నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం
ఆదివారం 7-9-2025 పేజీలు : 25





## ఎంపీ తీరుపై
# నేతల అసంతృప్తి..?

- వ్యతిరేక వర్గాలకు పెద్దపీట వేస్తున్నారన్న ఎంపీపై ఆరోపణలు!
- నియోజకవర్గాలలో వేలు పెట్టి వివాదాలు సృష్టిస్తున్న వైనం
- ఎంపీ దూకుడు పై ఎమ్మెల్యేల అసహనం
- విశాఖలో మొదలైన గ్రూపు రాజకీయాలు
- వాస్తవాలపై జరుగుతున్న చర్చ
- జనసేన,బిజెపిలో కొందరు పెద్దలు అసంతృప్తి..!
- జాతీయ అధ్యక్షుడు చొరవ తీసుకుంటేనే అసంతృప్తికు తెర..

విశాఖపట్నం :ప్రత్యేక ప్రతినిధి మేజర్ న్యూస్

తెలుగుదేశం పార్టీకి విశాఖ ఎంపీ వ్యవహారం తలనొప్పిగా మారింది. ఆయన ప్రతి విషయంలోను వేలు పెడుతూ వివాదాలు కు అడ్డాగా మారుతున్నారు. వ్యతిరేక వర్గాలను చేరదీస్తూ సొంత వర్గీయులకు దూరం అవుతున్నారు. ముఖ్యమంత్రి బంధువు కావడం వల్ల కూటమి నేతలు ఎంపీకు చాలా ప్రయారిటీ ఇస్తూ వస్తున్నారు. కానీ ఆయన (తరువాయి 2వ పేజీలో)



7వ పేజీలో

నగర ఖ్యాతి పెరగాలంటే
## అభివృద్ధి పరుగులు పెట్టాలి

## విశాఖ బీచ్‌లో కోలాహలం
# బై..బై..గణేశా..



2వ పేజీలో



## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం
6వ పేజీలో

## కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జి ప్రారంభానికి సర్వం సిద్ధం



6వ పేజీలో

## విశాఖ టాస్క్ ఫోర్స్ వలలో
# ఇద్దరు ఖైదీలు..





- చోడవరం సబ్ జైలు నుంచి పరారైన ఖైదీలు పట్టివేత
- రాష్ట్రవ్యాప్తంగా ఖైదీల కోసం గాలింపు చర్యలు
- వేరే రాష్ట్రం పారిపోయేందుకు ఖైదీల ప్రయత్నాలు
- రంగంలోకి దిగిన పోలీసులు
- విశాఖ సిటీ టాస్కోఫోర్స్ పోలీసుల దూకుడు
- ఇద్దరు రిమాండ్ ఖైదీలను 24 గంటల్లో పట్టుకున్న పోలీసులు
- టాస్కోఫోర్స్ఎస్ఐ భరత్ పనితీరు భేష్..

2వ పేజీలో

# ఎంపీ తీరుపై నేతల అసంతృప్తి

### మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గ పరిధిలో జరిగే విషయాలలో కూడా వేలు పెడుతూ ఎమ్మెల్యేలకు ఇంపార్టెన్స్ ఇవ్వటం లేదని విమర్శలకు తావిస్తున్నారు.టిడిపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి కూడా ఎంపీ పెద్దపేట వేస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి. దీంతో కొంతమంది ఎమ్మెల్యేలు ఎంపీ తీరుపై మండిపడుతున్నారు.బహిరంగంగానే తమ అసహనాన్ని ప్రదర్శిస్తున్నారు. కూటమి నాయకులను సమన్వయ పరుచుకుని ముందుకు వెళ్లాల్సిన ఎంపీ ఇలా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ తాను చెప్పిందే జరగాలంటూ వ్యవహరిస్తున్న శైలి పై కూటమి నేతలు మండిపడుతున్నారు. చాలా విషయాలలో ఆయన తల దూర్చి సెటిల్మెంట్ లు కూడా చేస్తున్నారనే ఆరోపణలు వచ్చి పడుతున్నాయి. అయితే ఈయన వ్యవహారం టిడిపి అధిష్టానం దృష్టికి వెళ్లినప్పటికీ కూడా ఎంపీ ముఖ్యమంత్రి బంధువు కావడంతో ఆయనను సర్ది చెప్పేందుకు సీనియర్ నేతలు ఎవరు కూడా సాహసించడం లేదు. తన రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా విశాఖలో తన వర్గాన్ని ఇప్పటినుంచి ఎంపీ తయారు చేసుకుంటున్నాడనే పలువురు వ్యాఖ్యానిస్తున్నారు..నగర పోలీసు కమిషనర్ బదిలీ వ్యవహారం పై అత్యధికంగా శ్రద్ధ పెట్టి సంవత్సరం గడుస్తున్నా సీపీ ఇక్కడే కూర్చుబెట్టేల చేశారని కూటమి పార్టీ లో బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ఒక వర్గాన్ని తయారు చేసుకుంటూ ఆ వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వినికిడి. ఎంపీ భరత్ వ్యవహార శైలి పై మాత్రం సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. అటు జనసేన ఇటు బిజెపి నేతలను అలాగే సీనియర్ టిడిపి నేతలను కలుపుకొని వెళ్లడంలో ఎంపీ పూర్తిగా విఫలమయ్యారని టిడిపి నేతలే చెబుతున్నారు.అన్ని విషయాలలో తన వర్గానికి ఎంపీ పెద్దపేట వేయడం పై కూడా విమర్శలు వస్తున్నాయి.

అయితే మొదట్లోభరత్ కూడా సీనియర్ శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ వెళ్ళినట్టే కనిపించింది. జిల్లాలో మంత్రి లేకపోయినా పరపతి కలిగిన ఎమ్మెల్యేలు, ఎంపీ లభించడంతో కేడర్ హ్యాపీ ఫీల్ అయింది. కానీ, కాలం గడిచే కొద్దీ అంతర్గత పరిణామాలు కోల్డ్ వార్ కు తెరతీశాయి. నా పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ నా మాట వినాల్సిందేననే ధోరణిలో ఎంపీ వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం పెరుగుతుండటం చర్చనీయాంశంగా మారిందట. పార్లమెంట్ పరిధిలో జరిగే కార్యక్రమాలకు ఎమ్మెల్యేలతో కలిసి వెళ్ళేందుకు పెద్దగా ఆసక్తి చూపించడం లేదనే ప్రచారం చాలా కాలంగా వుంది. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వంటి వాటికి ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా ఎంపీ హాజరవ్వడం చర్చకు దారితీసింది. దీనిపై కొందరు శాసనసభ్యులు నొ చ్చుకుంటే ఎక్కువ స్కూళ్ళు తిరిగి వచ్చే ప్రయత్నంలో భాగమే తప్ప మరొకటి కాదని సర్ధిచెప్పుకున్నారట ఎంపీ. ఇది ఒక్కటే కాదు కీలక పోస్టింగులు,బది లీల వ్యవహారంలోనూ కోటరీకి పెద్దపీట వేస్తున్నారే తప్ప పార్టీ ఎమ్మెల్యేలను పరిగణనలోకి తీసుకోవడం లేదనే గుసగుసలు ఎక్కువయ్యాయి. వీఎంఆర్డీఏకు సంబంధించిన కీలకమైన పోస్టింగ్ విషయంలో ఎంపీ పట్టుబట్టి తీసుకుని వచ్చిన అధికారిని మార్చేయాలని ప్రభుత్వ పెద్దలను కలిసేందుకు ఎమ్మెల్యేలు సన్నద్ధం అవుతున్నట్టు సమాచారం. అదే సమయంలో వివిధ కారణాలతో శా సనసభ్యులకు వ్యతిరేక వర్గంగా ముద్రపడ్డ నాయకులను ఎంపీ చేరదీస్తున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి. ఎస్.కోటలో అయితే ఎమ్మెల్యే లలిత కుమారి , కృష్ణ మధ్య వార్ డైరెక్ట్ అయిపోయింది. కృష్ణ ఎంపీ వర్గీయుడుగా ము ద్రపడ్డంతో ఇక్కడ రాజకీయాలు ఉప్పూనిప్పుగా మారిపోయాయి. భీమిలి రాజకీ యాల్లో ఫింగర్ పెట్టేందుకు ఎంపీ ప్రయత్నాలు చేస్తున్నారనేది పార్టీ వర్గాల ప్రచారం. టిక్కెట్ ఆశించి భంగపడ్డ టీడీపీ, జనసేన నేతలను ప్రోత్సహిస్తున్నారనే గుసగుసలు పెరిగాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాస్ చాతుర్యం ముందు ఎంపీ ఎత్తులు వర్కవుట్ కావడం లేదని తెలుస్తోంది. ఎక్క డికక్కడ చెక్ పెట్టేస్తూ ఎంపి ప్రమేయానికి అడ్డుకట్ట వేస్తున్నారట గంటా. విశాఖ సౌత్ లో జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్., ఎంపీల మధ్య సాన్నిహిత్యం బాగానే వున్నప్పటికీ రాజకీయ విభేదాలు స్పష్టం అవుతున్నాయి. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ ఎంపీ వర్గీయుడు కాగా ఎమ్మె ల్యే సీతంరాజు మధ్య కోఆర్డినేషన్ సమస్యగా మారింది. ఆ ప్రభావం సహజంగానే ఎంపీకి కనిపిస్తోందట. విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు మొదటి నుంచి వర్గ రాజకీయాలకు దూరం. ఇక్కడ సీనియర్లను ప్రోత్సహించే ఆలోచనతో ఎంపీ ప్రయత్నాలు చేసినప్పటికీ నియోజకవర్గం చుట్టూ లక్ష్మణరేఖ గీసేసి తిప్పికొట్టే స్తున్నారట గణబాబు. ఇక, పెందుర్తిలో అయితే ఎడతెగని పంచాయితీ నడుస్తోంది. జనసేన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు....మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జీకి ఒక్క నిముషం పొసగడం లేదు. పార్టీ అధ్యక్షుడైన బాబ్జీ ఎంపీకి ప్రధాన అనుచరుడు. దీంతో ఆయనకు ఎంపీ నుంచి ఆశించిన స్థాయి కంటే ఎక్కువ మద్దతు లభించడం సహజంగానే ఎమ్మెల్యేలో అసహనానికి కారణం అవుతోం ది. ఇక, తూర్పు నియోజకవర్గంలో నాలుగోసారి విజయం సాధించిన వెలగపూడి రామకృష్ణ బాబుకి ఇంత కాలం వ్యతిరేక వర్గం అనే మాటే లేదు. కారణం, ఎన్నికలప్పుడు తప్ప మిగిలిన సమయాల్లో రాజకీయాల జోలికి వెళ్ళకుండా వెలగపూడి వ్యవహరిస్తుండటమే. అటువంటి చోట కూడా శ్రీభరత్ ఒక వర్గాన్ని పెంచుకుంటున్నట్టు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గాజువాక నియోజకవర్గ ఇష్యూస్ లోనూ ఎంపీ వేలెట్టడం ఇటీవల చర్చనీయాంశం అయింది. ల్యాండ్ గ్రాబింగ్ కు ప్రయత్నం చేసిన వాళ్ళకు ఎంపీ అండగా నిలిచారనే ప్రచారం జరగడం,ఈ వ్యవహారాన్ని పల్లా సీరియస్ గా తీసుకోవడం కీలక పరిణామం.ఎంపీ, పల్లా మధ్య సమన్వయం లోపం లేకపోయినా ఎంపీ దూకుడు చర్యలు ఎమ్మెల్యేకు ఒకొక్కసారి ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పిస్తున్నాయట. ఇక, విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఇన్చార్జ్ ను నియమించి తెరవెనుక వ్యవహారాలు నడిపిస్తున్నారు ఎంపీ. దీంతో విశాఖ జిల్లాలో టిడిపిలో గ్రూపు రాజకీయాల కాకె త్తుతున్నాయి. ఆధిపత్య పోరాటం కారణంగా ఎమ్మెల్యేలు ఒక వర్గం గాను ఎంపీ మరో వర్గం గాను గ్రూపులను పెంచి పోషిస్తున్నారనే అభిప్రాయం కలుగుతోంది. ఆ కారణంగా నామినేటెడ్, పార్టీ పదవుల విషయంలోనూ ఎంపీ, ఎమ్మెల్యేలు తమ మాట నెగ్గించుకునే ప్రయత్నాలు చేయడం తరచూ చర్చనీయాంశంగానే కనిపిస్తోంది. ఎమ్మెల్యేలను ఎంపీ....ఎంపీని ఎమ్మెల్యేలు ప్రభావితం చేసు కునే వాతావరణం పార్టీకి ఎట్టిపరిస్థితుల్లోనూ మంచి చేయదని సీనియర్లు గగ్గోలు పెడుతున్నారు. సహజంగా ఎంపీలు అసెంబ్లీ స్థానాల్లో జరిగే వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తక్కువే. విశాఖ వంటి కాస్మోపాలిటీన్ సిటీలో అయితే ఎంపీల ప్రమేయం చాలా లిమిట్ గా వుంటుంది. కానీ,ఎంపి అందుకు భిన్నంగా వెళుతున్నారని, ఎంపీ నిధుల కేటాయింపు విషయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తున్నారనే టాక్ ఎక్కువైంది. ఈ వ్యవహారాలు అన్నీ చూస్తుంటే పైకి వర్గ రాజకీయాలుగా కనిపిస్తున్నా, ఎంపీ ఆలోచనలు మాత్రం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న వ్యూహంగా కనిపిస్తోందంటున్నారు పొలిటికల్ పండిట్స్. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ నుంచి పోటీ చేయడానికి ఎంపీ రంగం సిద్ధం చేసుకోవడంలో భాగంగానే నియోజకవర్గాల్లో తనకంటూ ఓ గ్రూప్ ను రెడీ చేసి పెట్టుకుంటున్నారనే అభిప్రాయం వుంది. ఆ దిశగా అనుకూలమైన నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకుని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నంలో భాగంగానే ఈ ఓవర్ లుక్ పాలిటిక్స్ షురూ అయినట్టు ప్రచారం. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే విభేదాలతో ఎంపీ ఎమ్మెల్యేలు రోడ్డున పడడం కూటమిలో కలకలం రేపుతుంది.ఈ విభేదాలు రానున్న రోజుల్లో ఎటువంటి పరిణామాలకు దారితీస్తాయోనన్నా ఆందోళన ఆయా పార్టీ శ్రేణుల్లో వ్యక్తమౌతుంది.ఇది ప్రజల విశ్లేషణ..?

## విశాఖ టాస్క్ ఫోర్స్ వలలో ఇద్దరు ఖైదీలు..!

### టాస్కోర్స్ ఎస్ఐ భరత్ పనితీరు భేష్..!

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

చోడవరం సబ్ జైల్లో ఇద్దరు రిమాండ్ ఖైదీలు జైలు వార్డెన్ పై దాడి చేసి పరారైన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం అందరికీ తెలిసిందే.ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది.ఖైదీలను వెంటనే పట్టుకోవాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు.ప్రతి చోట నిర్విరామంగా తనిఖీలు నిర్వహించారు.మరింత లోతుగా గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.అనకాపల్లి అనకాపల్లి జిల్లా పోలీసులు ఈ విషయం విశాఖ పోలీసులు తెలియజేసి ఖైదీలను పట్టుకోవడంలో సహకరించాలని అభ్యర్థించడం జరిగింది.దీంతో విశాఖపట్నం పోలీసులు కూడా ఖైదీల కోసం అంతటా జల్లెడ పట్టారు.పోలీసులు తో పాటు సిటీ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కూడా రంగంలోకి దిగి ఖైదీల కోసం తమ వేట సాగించారు.విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ పూర్తిగా రంగంలో దిగింది.సిటీ మొత్తం అణువణువునా తనిఖీ చేయడం ప్రారంభించింది. విశాఖపట్నం సిటిఎఫ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణలో నాలుగు సిటిఎఫ్ బృందాలు నగరంలోని రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ లు, వారి నివాస స్థలాలు, హోటల్ లు, హాస్టల్ లలో శు క్రవారం రాత్రి నుంచి సోదాలు నిర్వహిస్తుండగా, ఈనెల ఆరో తేదీన శనివారం నాడు ఎస్ఐ భరత్ కుమార్, పిసి ఎస్కే బక్షి, పిసి జరార్ హుస్సేన్, రాంనగర్, గొల్లలపాలెం ఏరియా లో వెతుకుచుండగా, రాంనగర్ గొల్లల పాలెం ఎస్బిఐ బ్యాంకు సమీపంలో సదరు అనకాపల్లి సబ్ జైలు నుండి తప్పించుకున్న నిందితులను చాకచక్యంగా పట్టుకోవడమైనది. ఈ సమయంలో అక్కడే ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ఎస్. సంతోష్ ముద్దాయిలను పట్టుకోవడంలో సిటిఎఫ్ టీం కు సహకరించారు.ఎన్ఏడి సమీపం లోని కొత్త కరాస ప్రాంతానికి చెందిననక్క రవి కుమార్ (30), అనకాపల్లి జిల్లా,వి. మాడుగల,రాజా వీధి ప్రాంతానికి చెందిన బెజవాడ రాము (26) లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**టాస్క్ ఫోర్స్ ఎస్ఐ భరత్ వ్యూహం సెక్సెస్..!**

ఇప్పటివరకు టాస్కోర్స్ ఏ విషయంలో కూడా విఫలం కాలేదు.నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలతో తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ నేరస్తులకు చుక్కలు చూపిస్తున్నారు.స్థానిక పోలీసులు కంటే ముందే అప్రమత్తమై ఆగస్టు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముందుగానే నేరస్తులను పట్టుకోవడం టాస్క్ ఫోర్స్ ప్రత్యేకత.

ఇప్పుడు నేరస్తులు స్థానిక పోలీసులు కంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు అంటేనే భయపడుతున్నారు.మంచి నెట్వర్క్ తో అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు దూసుకుపోతుంది.

వరుస దాడులతో నేరస్థులకు చెక్ పెడుతుంది.చోడవరం సబ్ జైలు లో వార్డెన్ పై దాడి చేసి పరారైన నిందితుల ను టాస్కోర్స్ ఎస్ఐ భరత్ తమ వ్యూహం తో నిందితుల జాడ కనిపెట్టారు.దీనితో ఎస్సై పనితీరు పై సీపీ అభినందనలు వ్యక్తం చేశారు.

## యువకుడి అదృశ్యం పై కేసు నమోదు



అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 6మేజర్ న్యూస్ : తాటిచెట్లపాలెంకు చెందిన ఓ యువకుడు కనిపించడం లేదని అతడి కుటుంబ సభ్యులు ఫోర్త్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోర్త్ టౌన్ సీఐ సీహెచ్.ఉమాకాంత్ తెలిపిన వివరాల మేరకు..తాటిచెట్లపాలెం ఆంజనేయస్వామి గుడి ప్రాంతంలో నివాసముంటున్న విప్పర్తి రఘుబాబు (21) న్యూకాలనీ ప్రాంతంలో ఓ చికెన్ పకోడీ షాప్ పనిచేస్తున్నాడు. గత నెల 29న ఇంటి నుంచి వెళ్లిన విప్పర్తి రఘుబాబు తిరిగి రాలేదు. బంధువుల వద్ద చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఉమాకాంత్ నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎస్.ఎస్. రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి ఆచూకీ తెలిస్తే 94407 96012 నంబరుకు సంప్రదించాలని సీఐ కోరారు.



## విశాఖ బీచ్‌లో కోలాహలం

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

విశాఖ సముద్ర తీరం వినాయక విగ్రహాల నిమజ్జనంతో సందడిగా మారింది.విగ్రహాల నిమజ్జనం చివరి రోజు కావడంతో నగరంలోని పలు ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రం భారీ ఊరేగింపులతో వినాయక విగ్రహాలను పందిళ్ళ నుంచి తరలించి బీచ్ కు తీసుకువచ్చారు.ఊరేగింపు సందర్భంగా కొందరు నిర్వాహకులు డీజే లతో హడావిడి చేశారు.కొందరు మందుబాబులు కిక్కు దిగే వరకు విగ్రహాల ముందు నృత్యాలు చేస్తూ హల్ చల్ చేశారు.అయితే ఎవరూ కూడా పోలీసుల నిబంధనలను పాటించలేదు. సిపి ఆదేశాలను ఖాతరు చేయకుండా ఇష్టానుసారంగా నిర్వాహకులు వ్యవహరించారు.ఊరేగింపు సమయంలో డీజే ల ద్వారా భారీగా శబ్ద కాలుష్యం చేస్తూ స్థానికులకు ఇబ్బందికర పరిస్థితులను తీసుకొచ్చారు. విశాఖపట్నం సిటీ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రం మూడు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు విశాఖ బీచ్ లో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం కొనసాగింది.బీచ్ కు భారీ ఎత్తున తరలివచ్చిన వారితో అక్కడ సందడి నెలకొంది. కొందరు మద్యం తాగిన మైకంలో హడావుడి చేయడం కనిపించింది.ఈ సందర్భంగా బీచ్కు వచ్చిన మహిళల పట్ల కొందరు ఆకతాయిలు సభ్యకరంగా ప్రవర్తించడం జరిగింది. అక్కడే పోలీసులు ఉన్నప్పటికీ కూడా మందు బాబులను నివారించడానికి ప్రయత్నించేందుకు ాకపోవడం విశేషం. పోలీసుల మెతక వైఖరి వల్ల మందుబాబులు కూడా రెచ్చిపోయారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గజ ఈతగాళ్లు తీరం వెంబడి ఉన్నారు.వాళ్లు ప్రతిదీ గమనిస్తూ వచ్చారు.ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పందించేందుకు గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారు. మొత్తానికి వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం విశాఖ బీచ్ లో భారీగా జరిగింది.దీనికి తోడు వీకెండ్ కావడంతో శనివారం బీచ్ కూడా సందర్శకులతో నిండిపోయింది.




## కొత్తకోటలో యూరియా కోసం క్యూ కట్టిన రైతులు



**రావికమతం, సెప్టెంబర్ 6, మెజర్న్యూస్:** మండలంలో కొత్తకోట ప్రాథమిక సహకార సంఘం వద్ద యూరియా కోసం శనివారం రైతులు క్యూ కట్టారు. దొండపూడి, జెడ్. కొత్తపట్నం, కన్నంపేట తదితర గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం భారీగా తరలివచ్చారు. వీరందరికీ ఒక్కొక్క బస్తా చొప్పున యూరియా సంఘ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఈ సంఘం ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నప్పటికీ ఇంకను డిమాండ్ ఉండడం పట్ల వ్యవసాయ శాఖ, ప్రాథమిక సహకార సంఘ సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘానికి 44 టన్నులు యూరియా ప్రభుత్వం కేటాయించిందని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. మండలంలో చినపాచిల, గొంప, గుడివాడ, పి. పొన్నవోలు రావికమతం రైతు సేవ కేంద్రాలలో శనివారం యూరియా అమ్మకాలు కొనసాగుతున్నాయని రమేష్ బాబు చెప్పారు మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు 2181 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని ఈ విస్తీర్ణానికి 409 టన్నులు యూరియా అవసరం కాగా ఇంతవరకు రైతు సేవ కేంద్రాలు, ప్రాథమిక సహకార సంఘాలకు ప్రభుత్వం 385 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేసిందని ఆయన తెలిపారు.

# బార్ అండ్ రెస్టారెంట్‌కు అధికారుల అనుమతులు

**- బడి గుడి ప్రదేశంలో బార్ అండ్ రెస్టారెంట్ వద్దు అంటూ ప్రజల ఫిర్యాదుతో అడ్డుకున్న ఎమ్మెల్యే కొణతాల**

**- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపి వేల్పులవీధి ప్రజలు**

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 6, మేజర్న్యూస్:** గత కొద్ది రోజులు క్రితం అనకాపల్లి మెయిన్ రోడ్డు లో ఉన్న సత్య థియేటర్ ఆవరణలో రాయల్ బార్ అండ్ రెస్టారెంట్ పేరుతో భారీ ఎత్తున బార్ ఏర్పాట్లను నిలిపివేయవలసిందిగా కోరుతూ 83వ వార్డు వేల్పుల వీధి మహిళలు ,యువకులు ,పెద్దలు మరియు చుట్టుప్రక్కల షాపుల యాజమానులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంతో ప్రసిద్ధగాంచిన వేల్పులవీధి గౌరీ పరమేశ్వరుల ఆలయానికి అతి దగ్గరలో వేల్పులవీధిలో ఉన్న టౌన్ గర్ల్స్ హై స్కూల్ కి 100 అడుగుల దూరంలో మహిళ పోలీస్ స్టేషన్ కు ఆనుకొని ఈ బార్ ఏర్పాటు చేయడం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సంబంధిత



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులకు ,మహిళలకు ఇబ్బంది కలిగించే విధంగా జరుగుతున్న బార్ ఏర్పాట్లను తక్షణమే నిలిపివేసి అక్కడి నుండి బార్ అండ్ రెస్టారెంట్ ను వేరే చోటకి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి శనివారం వేల్పులవీధి మహిళలు యువకులు మరియు పెద్దలు గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ సమస్యను అతికొద్ది గంటల్లోనే పరిష్కరించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులెవరు ఆందోళన చెందొద్దు

**అన్ని గ్రామాలకు ఎరువులు పంపనికి సిద్ధంగా ఉన్నాయి**

**అచ్చుతాపురం, సెప్టెంబర్ 6, మేజర్న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలోగల అన్ని మండలాలలో గల రైతులుకు ఎరువుల నిమిత్తం ఎటువంటి ఆందోళన చందనవసరం లేదు. అందరికీ అందే విధంగా ఎరువులు ఏర్పాటు చేయడం జరిగింది అన్ని గ్రామాలకు సరఫరా జరుగుతుంది. ఇది గమనించి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకో వాల్సిందిగా తెలియజేస్తున్నాం అని ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు.



## మారేపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



**దేవరాపల్లి, సెప్టెంబర్ 6, మేజర్న్యూస్:** మండలంలో ప్రతి శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మారేపల్లి గ్రామ పంచాయతీలో జరిగింది. మండల స్పెషల్ ఆఫీసర్ డిడిఓ మంజుల వాణి గ్రామాన్ని సందర్శించారు. శానిటేషన్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రైనేజీల్లో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సంపద కేంద్రాలకు తరలించాలని హరితరాయబారులుకు సూచించారు. గ్రామంలో ఎలాంటి అనారోగ్యాలు లేకుండా హెల్త్ డిపార్ట్మెంట్ , సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు, సచివాలయం సిబ్బంది పనితీరుపై రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆవుగడ్డ కన్నతల్లి కోటిపల్లినాయుడు, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, హౌసింగ్ ఏఈ తేజ, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ వెంకటేష్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర కుమార్, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులను పూర్తిగా విస్మరించిన కూటమి ప్రభుత్వం

**: అన్నంరెడ్డి అదీప్ రాజ్**



**సబ్బవరం, సెప్టెంబర్ 6, మేజర్సూర్య:** సబ్బవరం ఇరువాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాజీ శాసనసభ్యులు మరియు రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంరెడ్డి అదీప్ రాజ్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రైతులను పూర్తిగా గాలికి వదిలేసి వాళ్ళ సమస్యలను కనీసం పరిష్కరించి దాఖలలు లేవు.అదివిధానంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అన్నదాత సుఖీభవ అని పథకం తో రైతులకు పూర్తిగా మోసం చేశారు కనీసం ఇచ్చిన హామీలును కూడా అమలు చేయరు.జగన్ గారు హయంలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంది.కూటమి ప్రభుత్వం కనీసం వ్యవసాయానికి ఇన్సూరెన్స్ పాలసీ కూడా పంటలకు లేదూ. ఈ రోజు పంటలకు యూరియా కూడా రైతులకు అందుబాటులో లేక బ్లాక్ మార్కెట్ లో కొనుగోలు చేస్తున్న పరిస్థితులు.

ఈ నెల 9వ తేదీన ఆర్డిఓ కార్యాలయంలో రైతుల సమస్యల పై పార్టీ ఆద్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోకం రామునాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోతన రాము,గండి రవికుమార్,వనం అచ్చంనాయుడు, ఉప్పిలి కనకరాజు,మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు(సబ్బవరం),కోన రామారావు(పరవాడ),గొరపల్లి శ్రీను(పెందుర్తి),రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్ రాజ్,ఎంపీటీసీ కర్రి అప్పారావు,గాలిభిమవరం సర్పంచ్ రాజేష్,మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు ,వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు (95),తమర్ల నర్సింగ్ (94)దాసరి సత్తిబాబు(93)మెంతి మహేష్(97)పూర్ణానంద శర్మ(85),బండి సత్తిబాబు,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్,జిల్లా మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు శీలం నదియా,నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు పెద్దిశెట్టి శేఖర్,ఎడ్ల నాయుడు,సిరపురపు వాసు,వేపాడ శ్రీను, జతిన్,సాయిరాం పాత్రుడు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అన్నసమారాధన



**పరవాడ, సెప్టెంబర్ 6, మేజర్న్యూస్:** వినాయక ఉత్సవాలలో భాగంగా పరవాడ సిరిపురపు వారి వీధిలో వినాయక మండపం వద్ద క్రేజీ బాయ్స్ బ్యాడ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా సాంస్కృతిక విభాగ అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, అఖిలా ఏజెన్సీస్ సిరిపురపు అప్పలనాయుడు, వార్డు సభ్యులు సిరిపురపు చిట్టమ్మ, గండి ఈశ్వరరావు, సిరిపురపు రాజేష్, స్థానికులు చుక్క నమో, మాత్రాపు ప్రసాద్, యూత్ సభ్యులు కర్రి సంతోష్, దుంగల అప్పలనాయుడు, సిరిపురపు అక్కునాయుడు, పైల మురళి, కసిరెడ్డి అక్కునాయుడు, బండారు అజయ్, గండి దిలీప్, చుక్క త్రినాథ్, పైల అశోక్ మరియు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# విజయనగరంలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు

**● వాల్తేరు రైల్వే డివిజన్, నగర పాలక సంస్థ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్**



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** నగర పరిధిలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి)ల నిర్మాణానికి నగర పాలక సంస్థ , రైల్వే అధికారులు శనివారం జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నగరీకరణ, పట్టణీకరణ, ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని రైల్వే లెవెల్ క్రాసింగ్ లను క్లోజ్ చేసి రైల్వే ఓవర్ బ్రిడ్జిలను నిర్వహించాలని రైల్వేశాఖకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు రాష్ట్రంలో ఎక్కడెక్కడ రైల్వే లెవెల్ క్రాసింగ్ లు ఉన్నాయో రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా నగర పరిధిలో విశాఖపట్నం నుంచి విజయనగరం మీదుగా శ్రీకాకుళం వెళ్లే రైల్వే లైన్ లో లంకా పట్టణం (ఎఫ్ సిఐ గోడౌన్), వేణుగోపాలపురం (డైట్ కళాశాల), వీటీ అగ్రహారం ( మామిడి మార్కెట్ యార్డు) వద్ద రైల్వే లెవెల్ క్రాసింగ్ క్లోజ్ చేసి రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని రైల్వే అధికారులు ప్రతిపాదించారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం, వాల్తేరు రైల్వే డివిజన్ అధికారులు శనివారం సంయుక్తంగా పరిశీలించారు. ఎక్కువగా గృహ భవన నిర్మాణాలకు నష్టం వాటిల్లికుండా లంకా పట్టణం ఎఫ్ సిఐ గోడౌన్ నుంచి గాజులరేగ రాళ్లు మామిడిపల్లి మీదుగా మెడికల్ కాలేజీ వైపు, డైట్ కళాశాల నుంచి విజయనగరం – పాలకొండ రోడ్డు (ఊటగెడ్డ) వరకు, మామిడి మార్కెట్ యార్డు నుంచి వై జంక్షన్ వరకు ఆర్ ఓబి లను నిర్మించాలని నిర్ణయించారు.

# అనధికార మద్యంపై ఎక్సైజ్ కొరడా



**భోగాపురం, సెప్టెంబర్ 6: మేజర్ న్యూస్ :** భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో ఎవరైనా అనధికారిక మద్యం అమ్మకాలు చేపట్టినట్లయితే కొరడా జులిపించక తప్పదని ఎక్సైజ్ సీఐ వి.రవికుమార్ హెచ్చరించారు. గొలుసు దుకాణాల దాడుల్లో భాగంగా శనివారం రావాడ గ్రామంలో ఓ వ్యక్తి నుంచి పది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని సీఐ తెలిపారు. అదేవిధంగా బహిరంగంగా మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఇలాంటి పరిస్థితులు మీ మీ ప్రాంతాల్లో చోటు చేసుకున్నట్లయితే తమకు సమాచారం ఇస్తే ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి దాడులు చేసా_మని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్ర మోహన్, హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్, రామారావు, కానిస్టేబుల్ మహేశ్వరరావు పాల్గొన్నారు.

# గణపతి లడ్డు రూ.52,116

## భోగాపురం మండలం గాలిపేటలో వైభవంగా గణపతి వేడుకలు



**భోగాపురం, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** గ్రామం చిన్నదైనా ఆధ్యాత్మిక ఆదరణ అక్కడ అందిపుచ్చుకుంటుంది. వేడుక ఎలాంటిదైనా అందరూ కలిసికట్టుగా సోదర భావంతో ఉండడమే వారికి తెలుసు. భోగాపురం మండలం గాలిపేటలో నిర్వహించిన గణపతి వేడుకల్లో లడ్డు వేలం వేయగా అదే గ్రామానికి చెందిన కొయ్య రాములప్పన్న రూ. 52,116 లకు దక్కించుకున్నారు.

గణపతి లడ్డు దాత గ్రామానికి చెందిన గాలి రాము కాగా ఈ కార్యక్రమంలో స్వామి వారి ప్రసాదాన్ని దక్కించుకున్న రాములప్పన్నను గ్రామ పెద్దల సమక్షంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొయ్య రమణ, చుక్క రామసూరి, గాలి రామసూరి, గాలి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం నేపథ్యంలో రామస్వామి ఆలయం మూసివేత



**నెల్లిమర్ల, సెప్టెంబరు 6, మేజర్ న్యూస్ :** సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో రామతీర్థంలోని రామస్వామి దేవస్థానాన్ని 7వ తేదిన మూసివేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి వై శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం రాత్రి 9.50 గంటల గంటలకు చంద్రగ్రహణం పట్టనున్న నేపథ్యంలో ఆ రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు ఆలయాన్ని మూసివేస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఆలయ సంప్రోక్షణ అనంతరం బాలభోగం నివేదన అనంతరం ఉదయం 11.30 గంటలకు భక్తులకు రామస్వామి దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు.

## ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుకి ఘన సన్మానం



**తెర్లాం సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ :** గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు బడే వెంకట కనకమహాలక్ష్మి కె.చైతన్ స్కూల్ యాజమాన్యం ఘన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైతన్య స్కూల్ వారు ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలికి దుశ్శాలు వా కప్పి జ్ఞాపకం అందజేశారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో యాజమాన్యం ఆమె సేవలను కొనియాడారు .అదే విధంగా తోటి మహిళా ఉపాధ్యాయురాలు కనకమహాలక్ష్మి సేవలపై ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం సన్మాన గ్రహీత మహాలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ సన్మాన కార్యక్రమం నా జీవితంలో మరిచిపోలేని సంఘటనగా భావిస్తున్నానని ఆమె తెలిపారు. అనంతరం యాజమాన్యానికి తన వంతు కృతజ్ఞతలు తెలిపి ధన్యవాదాలు పలికారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం




**చీపురుపల్లి సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ :** సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర నల్లేరుమీద నడక వంటిదని వాసవి క్లబ్ వనిత ఉమెన్ ఎంపైర్ అధ్యక్షురాలు వజ్రపు సంతోషి అన్నారు. పాత్రికేయుల దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ వనిత ఉమెన్ ఎంపైర్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీనియర్ పాత్రికేయులు సర్విశెట్టి వెంకటేశ్వరరావు (మధు), బలగ రామారావులను స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాసవి క్లబ్ వనిత ఉమెన్స్ ఆధ్వర్యంలో పేదలకు సంక్షేమ, చేయూత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాత్రికేయుల దినోత్సవం సందర్భంగా పాత్రికేయులను గౌరవించుకోవడం బాధ్యతగా భావించి గౌరవాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి అమర శ్యామ్, సభ్యులు, విలేకరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి హాజరు తప్పనిసరి



**బాడంగి, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** ఈ నెల 8వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగి గౌరీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడనుంది. ఈ సమావేశానికి మండలంలోని మండల ప్రాదేశిక సభ్యులు, గ్రామ సర్పంచులు, కో–ఆప్టెడ్ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో ఎస్. రామకృష్ణ సూచించారు.

# బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు

**రామభద్రపురం, సెప్టెంబర్ 6 (మేజర్.న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెలమల ప్రసాదరావు హెచ్చరించారు. మ ండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలకు బాల్య వివాహాలు చేయరాదని అన్నారు. అలాగే ఆడ పిల్లలను లైంగికంగా వేధించినా, పోక్స్ వంటి కఠిన చట్టాలు పెట్టి జైలుకు పంపుతామని అన్నారు. ముఖ్యంగా లైంగిక నేరాలు, చట్టాలపై బాలికలు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

అలాగే ప్రతీ ఒక్కరూ ఆడపిల్లలను చదివించడంతోపాటు వారిని రక్షించే విధంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో రత్నం కోరారు. అలాగే బాల్య వివాహాల నిరోధక కమిటీలు బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజురఫీజాన్, ఉప తహసిల్దార్ గిరిధర్, వన్స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ అనిత, డీసీపీయు సోషల్ వర్కర్ సరస్వతి, బెజ్జిపురం ఎన్జీవో ప్రతినిది హరీష్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రత్నకుమారి, కృష్ణకుమారి, సూర్యకుమారి, అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# యూరియా ప్రణాళికాబద్ధంగా పంపిణీ చేయాలి

## యూరియా సమస్య ఉంటే కంట్రోల్ రూం 9121863788 నంబర్ కు ఫోన్ చేయాలి
## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం




**శ్రీకాకుళం,సెప్టెంబర్6 మేజర్ న్యూస్:** యూరియా ప్రణాళికాబద్ధంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి ఎరువులపై తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎస్.ఐ.లు, వ్యవసాయ శాఖ ఏఓలతో ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో ఆయన శనివారం వర్చువల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులకు సంబంధించి డివిజన్ స్థాయిలో ఆర్డీఓ, డిఎస్పీ, వ్యవసాయ శాఖ ఏడి ఉంటారని, ప్రతీ మండలంలో రెవెన్యూ, పోలీసు వ్యవసాయశాఖ ఏఓ మండల స్థాయిలో టాస్కోర్స్ ఉంటుందని చెప్పారు. జిల్లాకు వచ్చే యూరియా ఆమదాలవలస గొడౌనులో నిల్వ చేసి అక్కడ నుండి నేరుగా రైతు సేవా కేంద్రాలు, డిసిఎంఎస్, ప్రైవేటు వారికి సరఫరా జరుగుతుందని వివరించారు. జిల్లాకు వచ్చిన యూరియాలో 50శాతం ప్రభుత్వానికి, 50 శాతం ప్రైవేటుకి సరఫరా జరుగుతుందన్నారు. ప్రైవేట్ పంపిణీ కేంద్రాల వద్ద ఒక విఆర్ఏ లేదా సచివాలయాల సిబ్బంది ఉండాలన్నారు. పంటల వారీగా డేటా వస్తుందన్నారు. ఎరువులు వస్తుందని రైతులకు ముందుగానే తెలియజేయాలని, రైతులకు ప్రణాళికా బద్ధంగా పంపిణీ చేయాలన్నారు. ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది ఎంత ఎరువులు అవసరం అవుతుందో రైతులకు చెప్పాలన్నారు. యూరియా పంపిణీ వద్ద డిజిటల్ అసిస్టెంట్లు అసిస్టెన్స్ ఇవ్వాలని ఎంపిడిఓలను ఆదేశించారు. కూపన్లు ముందుగానే పంపిణీ చేయాలని, ప్రతీ రోజు ప్రైవేట్, రైతు సేవా కేంద్రాలు ప్రారంభం, ముగింపు నిల్వలు సాయంత్రం నాటికి తెలియజేయాలన్నారు. అవగాహన పోస్టర్లు డిసిప్లే చేయాలన్నారు. రైతులకు సమస్య ఉంటే కంట్రోల్ రూం 9121863788 నంబర్ కు ఫోన్ చేయాలన్నారు. విఎఎ పోస్ట్ ఖాళీగా ఉంటే తక్షణమే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జెడిని ఆదేశించారు. యూరియా పంపిణీ పై రైతులకు భరోసా కల్పించాలన్నారు. ప్రతీ మండల, డివిజన్ స్థాయిలో ఇన్స్పెక్షన్ చేస్తారన్నారు. యూరియా ఇస్తామని చెప్పి రైతుల వద్ద నుండి ఏ ఒక్కరూ అమౌంట్ కలెక్ట్ చేయకూడదని, ఒక వేళ రైతుల నుండి అమౌంట్ కలెక్షన్ చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ షాపులు వద్ద యూరియా తో పాటు ఇతర ఎరువులు కొనాలని ప్రైవేటు యాజమాన్యం రైతులపై వత్తిడి చేయరాదని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, వర్చువల్ లో ఆర్డీఓలు, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి, తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన చిరంజీవి నాగ్



**ఆమదాలవలస, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్:** ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను వైకాపా యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ శనివారం పరామర్శించారు. గ్రామంలో ఇటీవల వినాయకుని తిరువీధి నిమజ్జనంలో జరిగిన దాడిలో రజక కులానికి చెందిన హరిమ్మ మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో బాగాది వరహాలు కుమార్తె రాములమ్మ మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. పరామర్శలో వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ కూటికుప్పల సన్యాసిరావు, వైస్సార్ పార్టీ నాయకులు బొడ్డేపల్లి మన్మధరావు ఉన్నారు.

## పలువురుకు పరామర్శించిన ధర్మాన కృష్ణ చైతన్య



సారవకోట, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్: సారవకోట మండలంలో పలువురు మృతి చెందిన కారణంగా మరియు అనారోగ్యం తో బాధపడుతున్న వారిని పోలాకి జడ్పిటిసి యువ నాయకులు డాక్టర్ కృష్ణ చైతన్య శనివారం పరామర్శించారు గొర్రె బంద గ్రామానికి చెందిన సీనియర్ ఆంధ్రజ్యోతి పాత్రికే యులు పోతు మహంతి షణ్ముఖరావు(బాలు )కిన్నెర వాడ గ్రామానికి చెందిన ధర్మాన రామకృష్ణ అలుదు గ్రామానికి చెందిన తుంగాన ప్రియాంక ధర్మ లక్ష్మీపురం గ్రామం నికి చెందిన యామల లక్ష్మణరావు అనారోగ్యంతో బాధపడుతున్నందున అలాగే పల్లి జీవరత్నం బొంతు మరియు చిన్న కిట్టాలపాడు గ్రామాల బాధిత కలసే పరామర్శించారు ఈయనతో పాటు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు వరుడు వంశీకృష్ణ డిఎల్డిఏ చైర్మన్ నక్క తులసీదాసు పోలాకి ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు వైఎస్ఆర్సిపి సర్పంచులు బాడాన కృష్ణారావు కే బాబురావు జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల శ్యామసుందర్రావు పల్లి కృష్ణమూర్తి బొంగు కొండయ్య ఎడ్ల రంగారావు కత్తిరి అప్పలనాయుడు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గురువులకు ఘన సన్మానం

సారవకోట, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం లో వేడుకలలో భాగంగా మరియు కీర్తిశేషులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా వేడుకలలో భాగంగా ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు తండ్రికీర్తిశేషులు రంగారావు నాయుడు జ్ఞాపకార్థం తోశనివారం పలువురు ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతులమీదుగా సన్మానం కార్యక్రమం చేపట్టి మెమొంటోలు అందజేశారు ఈ కార్యక్రమం ఎంఈఓ ఎంవి రమణ అధ్యక్షతన నిర్వహించారు అజ్ఞానాన్ని వెలుగు లోకి తెచ్చేవారు ఉపాధ్యాయులేనని అందరికీ జ్ఞానాన్ని జీవితాన్ని ప్రసాదించే వాళ్లు గురువులని ఉపాధ్యాయుల ఆదర్శప్రాయులు మార్గదర్శకులు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూర్మి నాయుడు పిఎసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కరరావు స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథం ఎం డి ఓ మోహన్ కుమార్ తహసిల్దార్ కే విజయ లక్ష్మి ఎం ఈ ఓ టు కే భూలక్ష్మి సిడిపిఓ వంశీ ప్రియ ఎస్సై అనిల్ కుమార్ హెచ్ ఎం లు ఆర్ రామకృష్ణారావు ఏ రమేష్ జి రాము రామారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రేషన్ లబ్దిదారుల పట్ల డీలర్లల మర్యాదగా నడుచుకోవాలి

**గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు**
**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం,సెప్టెంబర్,6, మేజర్ న్యూస్: రేషన్ లబ్దిదారులుతో డీలర్లు కుటుంబ సభ్యుల్లా మాట్లాడాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జిల్లాలోని రేషన్, గ్యాస్ డీలర్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపులకు వచ్చే లబ్ధిదారులతో సానుకూలదృక్పదంతో, కుటుంబ సభ్యుల్లా మాట్లాడాలన్నారు. సహనంతో ఉండాలన్నారు. ప్రభుత్వ ఆమోదం తెలిపిన ధరలకే గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలని, ఐవిఆర్ఎస్ కాల్స్ లో ప్రజల అభిప్రాయం తీసుకోవడం జరుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్స్ డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాంటి గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4.గంటల నుండి 8 గంటల వరకు రేషన్ దుకాణాలలో సరుకులను ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలియజేసిన సమయాల్లో లబ్దిదారులు తమకు అనుకూలమైన సమయానికి, ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ తీసుకోవచ్చునని, 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దకే రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వీటిపై సివిల్ సప్లయ్ డిటి మోనిటరింగ్ చేయాలని ఆదేశించారు. పోస్టర్ లో ఉన్న %ూ=% కోడ్ స్కాన్ చేసి లబ్ధిదారులు రేషన్ పై అభిప్రాయం తెలపవచ్చున్నారు. సమస్యలతో లబ్ధిదారులు లేదా వినియోగదారులు డీలర్ల దగ్గరకు వచ్చేటప్పుడు ఆత్మీయంగా సొంత బంధువుల్లాగా లబ్దిదారులతో మాట్లాడి వాళ్ళ యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ నాణ్యత పై సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు ఎప్పటికప్పుడు రేషన్ షాపుల్లో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్య ప్రకాష్, సియస్ డిటీలు, రేషన్ డీలర్లు, గ్యాస్ ఏజన్సీలు, తదితరులు పాల్గొన్నారు.

## గురువులను సత్కరించిన శ్రీ విజయ అంబిక యువజన సంఘం



సారవకోట, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్: సారవకోట మండలం అలుదుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలువురు ఉపాధ్యాయులను అలుదు గ్రామ శ్రీ విజయ అంబికా యువజన సేవా సంఘం మరియు శ్రీ విజయ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చల్ల ఆనందరావు ఆధ్వర్యంలో శనివారం సత్కార సభ ఏర్పాటుచేయగా ఎంపీపీ చిన్నాల కూర్మి నాయుడు యువజన నాయకులు చిన్నాల వెంకట సత్యనారాయణ టిడిపి పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ టిడిపి పార్టీ నాయకులు రావాడ సురేష్ మరియు లక్కోజు శ్రీనివా సరావు (రామారావు) చేతుల మీదుగా గురువులను దుస్సాలు వాలు కప్పి ఘనం గా సన్మానించి మెమొంటోలు అందజేశారు కార్యక్రమం ఉపాధ్యాయుల దినోత్స వం వేడుకలలో భాగంగా మరియు కీర్తిశేషులు భారత రాష్ట్రపతిడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 138వ జన్మదిన వేడుకలలో భాగంగా నిర్వహించారు ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో విజయాంబిక విజయ్ సేవా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న తరహా పరిశ్రమలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది
### ఓనర్స్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్:** యువత స్వశక్తితో ఎదిగి ఉన్నత లక్షలకు చేరుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ ఆకాంక్షించారు. నగరం లోని నాగావళి హెూటల్ లో నిర్వహించిన ఏంపవరింగ్ స్టార్ప్స్, బిజినెస్ ఓనర్స్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పి సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న తరహా వ్యాపారులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్ప్రెన్యూనర్ ను సిద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఆ దిశగా వారిని ప్రోత్సహిస్తూ వారికి కావలసిన అన్ని ప్రోత్సాహకాలు, శిక్షణలో అందజేయడం జరుగుతుందని వివరించారు. వ్యాపారం ప్రారంభించే వారికి బ్యాంకులు కూడా రుణాలు సకాలంలో ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. టూరిజం, పుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలలో వ్యాపారం చేయాలనుకునే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి కావలసిన ఆహార ఉత్ప త్తులు, ముడి సరుకులు కూడా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు. యువత స్వయం శక్తితో ఎదిగి మరి కొంతమందికి జీవితాన్ని ఇవ్వాలని చెప్పారు.

# అండర్ పాస్‌కు శంకుస్థాపన



విశాఖపట్నం సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ : ఎన్ఏడీ నుంచి విమానాశ్రయానికి వెళ్ళే దారిలో కాకాని నగర్ , నావెల్ ఆర్మమెంట్ డిపో వద్ద సుమారు 12.50 కోట్ల రూపాయల నిధులతో వీఎంఆర్డీఏ నిర్మించ తలపెట్టిన అండర్ పాస్ పనులకు ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసన సభ్యులు గణబాబు,మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్‌లు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు గారు మాట్లాడుతూ నిత్యం అత్యంత రద్దీగా ఉండే ప్రాంతమైన కాకాని నగర్ మరియు నావెల్ ఆర్మమెంట్ డిపోల వద్ద ప్రతిపాదిత అండర్ పాస్ నిర్మాణం వల్ల సమీప ప్రాంత ప్రజలకు సిగ్నల్ రహిత ప్రయాణ సౌలభ్యం అందుబాటులోకి వస్తుందని, దీని ద్వారా ఎంతో వెసులబాటు కలుగుతుందని అన్నారు. ఈ అండర్ పాస్ పనులకు తక్షణం నిధులు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్‌కు ఈ ప్రాంత ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.నేషనల్ హైవే స్టాండర్డ్స్ కి అనుగుణంగా ప్రతిపాదిత మెట్రో ప్రాజెక్టు అలైన్మెంట్ కు లోబడి ఈ అండర్ పాస్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వీఎంఆర్డీఏ నిధులతో పశ్చిమ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులను ఇప్పటికే చేపట్టారన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ మాట్లాడుతు గణబాబు గారి నిరంతర కృషి వల్లే అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ అండర్ పాస్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు జరుగుతున్న పనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. నిర్మాణ సంస్థ గుత్తేదారు మాట్లాడుతూ నిర్మాణ పనులు 6-9 నెలల్లోపు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరు మధుసూదనరావు, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్లు విశ్వనాథ్, రవిశంకర్, సహాయక ఇంజనీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, ముర్రు వాణి తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిపేట జడ్పీహెచ్ స్కూల్లో కుక్కరి పోటీ

భీమిలి రూరల్ సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ : భీమిలి మండలంలోని మజ్జిపేట జడ్పీహెచ్ హైస్కూల్లో మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ వీక్ సందర్భంగా పేరెంట్స్ కోసం కుక్కరి పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పోషక విలువలు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తయారు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఫస్ట్ ప్రైజ్‌గా స్టీల్ బిందె, సెకండ్ ప్రైజ్‌గా స్టీల్ కెన్, థర్డ్ ప్రైజ్‌గా చిన్న స్టీల్ బిందె అందజేశారు. అలాగే పాల్గొన్న 50 మం దికి స్టీల్ బాక్స్‌లను అందజేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు , విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రధాన అతిథులుగా స్కూలు ప్రధానోపాధ్యాయురాలు, స్కూల్ స్టాఫ్, మ్యాజిక్ బస్ ప్రోగ్రామ్ మేనేజర్ ఆనంద్, ట్రైనింగ్ కం మోనిటరింగ్ ఆఫీసర్ దూడ రమేష్, యూత్ మెంటర్స్ శారద, దుర్గ, రమణమ్మ, సాయి కుమారి పాల్గొన్నారు.



# నరసాపురం బస్సు స్టాప్ లో బస్సులు ఆపండి

## రోడ్డుపై బైఠాయించిన నరసాపురం గ్రామ ప్రజలు



పద్మనాభం,సెప్టెంబర్ 06,మేజర్ న్యూస్: పద్మనాభం మండలం తునివలస పంచాయతీ పరిధిలో మధుర గ్రామమైన నరసాపురం గ్రామ వాసులు ఆర్టీసీ సిబ్బంది నిర్వాకం వల్ల తీవ్ర ఇబ్బందిగా గురవుతున్నారు. సింహాచలం నుండి విజయనగరం వెళ్లే ప్రధాన రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో నరసాపురం ఉంటుంది. ప్రతిరోజు వేకువజాము నుండి రైతులు, పట్టణానికి పనికి వెళ్లే కూలీలు, చదువుకోడానికి వెళ్లే విద్యార్థులు వీరందరికీ ఊరి దాటాలంటే ఆర్టీసీ బస్సు ఒకటి ప్రథమ ఆధారం. నెల కిందట వరకు నరసాపురం జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సులు యధావిధిగా బస్సులను ఆపేవారు ప్రయాణికులు ఎక్కినప్పుడు ప్రయాణికులు దిగినప్పుడు తప్పకుండా బస్సును ఆపేవారు అక్కడ బస్ షెల్టర్ కూడా నిర్మించడం జరిగినది. కానీ గత నెల రోజుల నుంచి ఆర్టీసీ సిబ్బంది బస్సులను ఆపకపోగా నరసాపురం జంక్షన్ వద్ద దిగాల్సిన ప్రయాణికులను కూడా తునివలస వద్ద ఆపటం ఎందుకిలా ఆపుతున్నారని ప్రశ్నిస్తే వారిని నానా బూతులు తిడుతూ వాళ్లపై గొడవపడడం చేస్తున్నారని నరసాపురం ప్రయాణికులు ఆరోపించారు. శుక్రవారం నరసాపురం జంక్షన్ వద్ద వాహనాలను ఆపి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రాత్రి 7 గంటలకు స్వగ్రామానికి వచ్చే ప్రయాణికులు, విద్యార్థులను నరసాపురం జంక్షన్ వద్ద బస్సు ఆపకుండా మరో రెండు కిలోమీటర్ల దూరం అయినా తుని వలస వద్ద బస్సు ని ఆపి ప్రయాణికులతో ఆడుకుంటున్నారు. ఇటీవల ఓ విద్యార్థిని పరీక్ష రాయటానికి అని బస్ కోసం ఎదురు చూడగా నరసాపురం జంక్షన్ వద్ద బస్సు ఆపకపోవడంతో ఆ విద్యార్థిని పరీక్ష రాయలేకపోయింది. ఒక సంవత్సరం కాలం పాటు ఆమె కష్టపడిన చదువు అంతా వృధా అయిపోయింది. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక నరసాపురం వాసులు నరసాపురం జంక్షన్ వద్ద బస్సులు ఆపి తమ ఆవేదనను తెలియజేశారు. స్థానిక నాయకులు అల్లు అప్పల రాజు మాట్లాడుతూ ఆర్టీసీ వారి తీరు బాగోలేదని ఒకప్పుడు నరసాపురం జంక్షన్ వద్ద బస్సును ఆపేవారిని, కానీ ఇప్పుడు వృద్ధులు ఉన్న, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉన్న, స్కూల్ కి వెళ్లే విద్యార్థులు ఉన్నా, పట్టణానికి వెళ్లే కూలీలు గాని రైతులు గాని ఉన్న ఎవరిని లెక్కచేయకుండా బస్సు ఆపడం మానేశ నరసాపురం గ్రామస్తులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఈ చర్యను ఖండిస్తున్నామని అన్నారు. గతంలో చెయ్యేత్తండి బస్సు ఎక్కండి అనే నినాదం ఉండేదని, కానీ ఇప్పుడు ఫ్రీ బస్సు పథకం అమలు చేసినప్పటి మా జంక్షన్ వద్ద బస్సు ఆపడం లేదని ప్రభుత్వం వారు చెప్పారో లేక మీకు మీరుగా నిర్ణయం తీసుకున్నారు చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు కళ్ళు తెరిచి మా గ్రామ సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

## నగరాల కార్పోరేషన్ డైరెక్టర్లుగా నాగోతి సూర్య ప్రకాశరావు, పోతిన పైడిరాజు, నాగోతి అనిత



మధురవాడ: మేజర్ న్యూస్: సెప్టెంబర్ 06: ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్‌డైరెక్టర్ లు జాబితాను కూటమి ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా విడుదల చేసింది. ఈ జాబితా లో ముగ్గురు డైరెక్టర్లను నియమించారు. ముగ్గురు భీమిలి నియోజకవర్గం వాసులు కాగా మధురవాడలో 5, 7 వార్డులకు చెందిన చెందిన టిడిపి, బీజేపీ నాయకులు కావటం విశేషం. నాగోతి సూర్య ప్రకాశరావు (టీడీపీ) పోతిన పైడిరాజు(బీజేపీ) నాగోతి అనిత (టీడీపీ )నియమితులయ్యారు. శుక్రవారం డైరెక్టర్ల జాబితాలో చోటు లభించిన సభ్యులు మాట్లాడుతూ మా సేవలను గుర్తించి మాకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వ నాయకులకు, ప్రత్యేకంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ రావు కు ధన్యవాదములు తెలిపారు. నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లుగా మాకు అప్పగించిన భాధ్యతలకు అనుగుణంగా నడుచుకుని నగరాల సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జి ప్రారంభానికి సర్వం సిద్ధం



విశాఖపట్నం సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖపట్నాన్ని పర్యాటకంగా మరింత అభి .వృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఆదేశాలకు అనుగుణంగా పలు పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తు న్నామని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. అందులో భాగంగా కైలాసగిరి మీద ఇటీవల సుమారు 5.50 కోట్ల రూపాయల ఖర్చు తో త్రిశూలం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని, అదేవిధంగా సుమారు 7 కోట్ల రూపాయల నిధుల బడ్జెట్ తో విశాఖకే కాకుండా యావత్తు ఆంధ్రప్రదేశ్ కే ఆకర్షణగా నిలిచే దేశంలోనే పొడవైన గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఈ నెల 25 లోపు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ గ్లాస్ బ్రిడ్జి విశాఖకే తలమానికంగా నిలుస్తుందని, ఇప్పటికే ప్రారంభించిన పారా సైక్లింగ్ మరియు గ్లైడింగ్ ప్రాజెక్టులు అత్యంత ఆదరణ పొందుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## 18న నాలుగో జోన్ లో బహిరంగ వేలం

విశాఖపట్నం సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, మెయిన్ ఆఫీస్ కాంటీన్‌కు ఈనెల 18న ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు మరియు జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 18-09-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు.సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

- ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఆలయాల మూసివేత
- సంప్రోక్షణ అనంతరం మరుచ్చటి రోజు పున దర్శనం

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ : చంద్రగ్రహణం ఆదివారం సంభవించనుంది. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా అన్ని ఆలయాలు మూసివేయనున్నారు. ఆదివారం ఉదయం ఆలయాల్లోని స్వామివార్లకు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయాలకు తాళాలు వేయనున్నారు. ఉత్తరాంధ్రలోని ప్రముఖ ఆలయాలైన సింహాచలం వరాహ నృసింహస్వామి వారి దేవస్థానం, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, సంపత్ వినాయక దేవస్థానం, ఇసుక కొండ సత్యనారాయణ స్వామి దేవస్థానం, విజయనగరం పైడితల్లి అమ్మవారి దేవస్థానం, రామతీర్థం రామస్వామి దేవస్థానం, శ్రీకాకుళం అరసవిల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం తో పాటు అన్ని ఆలయాలు ఆదివారం మూసివేయనున్నట్లు దేవదాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రహణ అనంతరం సోమవారం ఉదయం ఆలయాలను సంప్రోక్షణ చేసి అనంతరం భక్తులకు దర్శనాలు కల్పిస్తామని ఆలయ వర్గాలు తెలిపాయి. కాగా ఆదివారం మూడు గంటల 30 నిమిషాలు పాటు చంద్రగ్రహణం ఏర్పడనుంది. ఆదివారం రాత్రి 9:57గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది. 8వ తేదీ(సోమవారం) తెల్లవారుజామున 2:25 గంటలకు చంద్ర గ్రహణం ముగుస్తుంది. రాత్రి 11:01 నుండి అర్ధరాత్రి 12:23 వరకు 1 గంట 22 నిమిషాల పాటు సంపూర్ణ చంద్ర గ్రహణం కనిపిస్తుందని వేద పండితులు, శాస్త్రజ్ఞులు చెప్తున్నారు.

# నగర ఖ్యాతి పెరగాలంటే అభివృద్ధి పరుగులు పెట్టాలి

**●విశాఖపట్టణం అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చెయ్యాలని డీఆర్సీ తీర్మానం ●ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన పలు అంశాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు,అధికారులు చర్చ ●పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలని నిర్ణయం ● తాగునీటి నిల్వ సామర్థ్యానికి పలు సూచనలు ●క్లీన్,స్మార్ట్ సిటీగా అధికారులు దృష్టి సారించాలని మంత్రి నిర్దేశం**



విశాఖ సిటీ, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: విశాఖ ఖ్యాతిని ఇనుమడించే విధంగా అన్ని విభాగ అధికారులు కలిసి కట్టుగా పనిచేయాలని విశాఖ పట్నం జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాలంజనేయులు శనివారం కలక్టరేట్ లో జరిగిన డి.అర్. సి సమీక్షా సమావేశంలో ఆదేశించారు. కలక్టరేట్ లో జరిగిన సమావేశంలో జిల్లాకు చెందిన పలువురు జిల్లా ఎంపి,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొని చర్చించారు. నగరంలో ప్రధానంగా మంచినీరు సరిపడినంత ఉన్నప్పటికీ ప్రజలకు పూర్తి స్థాయిలో తీసుకు వెళ్ళాలని సమావేశం నిర్ణయించినట్లు ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో మంత్రి బాలంజనేయ స్వామి తెలిపారు. విశాఖ మహానగరం అభివృద్ధిపై అధికార యంత్రాంగం ప్రధాన దృష్టి సారించాలని, స్మార్ట్ సిటీను క్లీన్ గా ఉంచాలని అదేశించారు. తద్వారా నగర ఖ్యాతి మరింత పెరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని, సరైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్దేశం చేశారు. సుందరీకరణ, విద్యుదీకరణ, పట్టణీకరణ మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డీఆర్సీలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీఆర్ వైద్య సేవాట్రస్టు ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పాల్గొన్నారు.

### గత కార్యక్రమాల సమీక్ష

సమీక్షలో భాగంగా ముందుగా గత డీఆర్సీలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలు, తీసుకున్న చర్యలపై చర్చించారు. జిల్లా అంశాలను, అజెండాను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. ఒక్కో విభాగం పరిధిలో చేపట్టిన పనులు, తీసుకున్న చర్యల గురించి ఆయా శాఖల అధికారులు వివరాలను వెల్లడించారు. ప్రజా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ పరిధిలో జరిగే కార్యకలాపాలపై ప్రధాన చర్చ జరిగింది. నగరంలో పారిశుద్ధ్యం బాగా లోపించిందని, తాగునీటి సరఫరా సరిగ్గా జరగటం లేదని, విద్యుద్దీపాలు వెలగటం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపనలు గుప్పించారు. టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక వసతులు ఇంకా కల్పించాల్సి ఉందని, జీవీఎంసీలో పారిశుద్ధ్య కార్మికులు నామ మాత్రంగానే ఉన్నారని సంఖ్య పెంచాల్సి ఉందని ప్రజా ప్రతినిధులు వివరించారు. ఆధునిక పరికరాలను వినియోగించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందటం లేదని, వ్యవస్థ మరింత మెరుగపడాలని పేర్కొన్నారు. ఆక్రమణల క్రమబద్ధీకరణ విషయంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాల్సి ఉందని, క్షేత్రస్థాయి సిబ్బందికి మరొక సారి శిక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. జీవీఎంసీ పరిధిలో చాలా చోట్ల పనికి రాకుండానే జీతాలు తీసుకుంటున్నారని ప్రస్తావించారు. డ్రైనేజీ కాలువలు చాలా చోట్ల ఆక్రమణలకు గురయ్యాయని తొలగించి, పరిస్థిని చక్కదిద్దాలని సూచించారు. టీడీఆర్ల విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆర్థిక నేరాలపై దృష్టి సారించాలని, బర్డ్స్ యాక్టను సమర్ధంగా అమలు చేయాలని ఉద్ఘాటించారు. జలవనరుల సంరక్షణకు, నీటి నిల్వలను పెంచేందుకు పటిష్ట చర్యలు చేపట్టాల్సి ఉందని, రిజర్వాయర్ల సామర్థ్యాలను పెంచాల్సి ఉందని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ పై చర్చించారు. పారిశుధ్య నిర్వహణలో, ప్రజలకు సేవలందించటంలో చురుగ్గా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ జోన్-5 జడ్సీ రామును ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా అభినందించారు.

### నాణ్యమైన పరిష్కారం చూపాలి

సమీక్షలో భాగంగా పలు అంశాలపై చర్చించిన మంత్రి డీఆర్సీలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఇన్చార్జి మంత్రి సూచించారు. విశాఖ నగరానికి, ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు అవిరళ కృషి చేయాలన్నారు. అధికార యంత్రాంగం నుంచి ప్రజలకు నిత్యం నాణ్యమైన సేవలు అందాలని సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలపై ఉన్నత స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. మేఘాద్రి గెడ్డ, గంభీరం, ముడసర్లోవ ప్రాజెక్టుల నిర్వహణలో సమన్వయం చేసుకోవాలన్నారు.

### ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలు....

నగరంలో చాలా చోట్ల డ్రెయిన్లు ఆక్రమణలకు గురయ్యాయి. వాటిలో చెత్తా చెదారం వేయటం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వర్షపు నీరు పారక రోడ్లు జలమయ్యి అపరిశుభ్రత ఏర్పడుతుంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. చర్యలు చేపట్టాలనీ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ స్పందిస్తూ 250 ఆక్రమణలను గుర్తించామని, నెల రోజుల్లో చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోర్టు, రైల్వే, డిఫెన్స్ ఏరియాల నుంచి ప్రజా ప్రాంతాల్లోకి వస్తున్న మురుగు నీటి కాలువల వల్ల ఇబ్బందులు ఉన్నాయన్నారు. పేదలకు అందించిన కన్వెయన్స్ డీడ్ పట్టాలకు రిజిస్ట్రేషన్లు వేగవంతంగా జరిగేలా చూడాలి" అని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. జీవో నెం.296 ప్రకారం ఇది వరకు ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయకపోవటం, క్రమబద్ధీకరించకపోవటం విచారకరం" అని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు.దువ్వాడ - కూర్మన్నపాలెం రోడ్డు విస్తరణలో భాగంగా ఆస్తులు కోల్పోయిన వారికి టీడీఆర్లు ఇవ్వాలి. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను బలోపేతం చేయాలి. కూర్మన్నపాలెం డిపో తరలింపు, ప్రత్యామ్నాయ స్థలం వినియోగం, స్టీల్ ప్లాంట్ పరిధిలోని ఆర్%డ%బీ రోడ్లకు సూచిక బోర్డుల ఏర్పాటు తదితర అంశాల్లో అధికార యంత్రాంగం జాగ్రత్తగా వ్యవహరించాలని" గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. ఏళ్ల తరబడి పినగాడి రోడ్డుకు పరిష్కారం దొరకకా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ అధికారులు సమన్వయం చేసుకొని వేగవంతంగా పనులు పూర్తి చేయాలనీ నగరానికి అనుసంధానమై ఉన్న కొన్ని గ్రామీణ ప్రాంతాలను కార్పొరేషన్ పరిధిలో విలీనం చేస్తే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ప్రతిపాదించారు. మౌలిక వసతుల కల్పనలో వేగం పెంచాలని, తాడిచెట్లపాలెం ,ధర్మానగర్ , కంచరపాలెం మెట్టు మార్గంలో ఇప్పటికీ విద్యుద్దీపాలు లేవని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రస్తావించారు. కార్యక్రమంలో వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్ మాథుర్, సీపీవో శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి : సిపిఎం పార్టీ




ఆరిలోవ, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 10 వ వార్డు ఎస్.ఐ.జి నగర్ లో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని పాదయాత్ర నిర్వహించడం జరిగింది. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.మణి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను 46 విభాగాలుగా విడగొట్టి ప్రైవేట్ వారికి అప్ప చెప్పడం అన్యాయమని విమర్శించారు.తక్షణం స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించి తొలగించిన 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.విశాఖ స్టీలు పోరాటానికి మద్దతుగా సెప్టెంబర్ 11వ తేదీన పాత గాజువాక జంక్షన్లో సాయంత్రం 5 గంటలకి బహిరంగ సభ నిర్వహిసు _న్నామని ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ సభ్యులు వి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాత మీటర్ల స్థానంలో కొత్తగా అదాని స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుందని స్మార్ట్ మీటర్లు ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం ట్రూ అప్ చార్జీలు,సర్దుబాటు చార్జీలు పేరుతో కరెంటు చార్జీలు విపరీతంగా పెంచిందని విమర్శించారు. ప్రజలపై విద్యుత్ భారాలు మరింత పెంచడానికి, విద్యుత్తును ప్రైవేటుపరం చేయడానికి స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చిందని విమర్శించారు. అదానీ స్మార్ట్ మీటర్లు ఒప్పందాన్ని తక్షణం రద్దు చేయాలని లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు పాదయాత్ర నిర్వహించి ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ.రమణ, పి.వెంకట్రావు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## 8న సాధారణ సభ్య సమావేశం

భీమిలి సెప్టెంబర్ 6మేజర్ న్యూస్ : భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో సోమవారం మధ్యాహ్నం 2:30కు సాధారణ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం లో ముఖ్య కార్యనిర్వాహా ధికారి, జిల్లా పరిషత్ అధికారి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొవాలని కోరారు.

## భీమిలి ఎంపీడీవోని కలిసి వినతిపత్రం అందించిన జనసేన నాయకులు



భీమిలి రూరల్ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ :భీమిలి మండల ఎంపీడీఓ ని కలిసిన బోడమెట్టపాలెం జనసేన నాయకులు.బోడమెట్టపాలెం పంచాయతీ పరిధి లో మూడు గ్రామాల ప్రజలకు సచివాలయం స్టాఫ్ అందుబాటులో ఉండాలి అని మండల ఎంపీడీఓ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే ఎంపీడీఓ సానుకూలంగా స్పందిస్తూ సమస్యని 2 వారాలులోగా పరిష్కరిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్స్ ఎరుసు సూరిరెడ్డి, గిడిజాల పాపారావు ,మండల %ూవీజ% డైరెక్టర్ పడగలగురునాయుడు , నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ అల్తి వెంకటేష్, బోడమెట్టపాలెం గ్రామ నాయకులు లొడగల ఎర్రినాయుడు పాల్గొన్నారు.

## 87వ వార్డ్‌లో అన్నసమారాధన

**గాజువాక, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వినాయకచవితి సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం( జగన్) పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావం పెరిగిందని, భక్తిశ్రద్ధలతో చేస్తున్న మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన వారందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ రాజన్ జనసేన నాయకులు క్రిరీ బాబి. ఎన్టీఆర్ నగర్ బండ శ్రీను.



కోరుకొండ నాగరాజు. గణేష్ నగర్ గుడి అసోసియేషన్ సభ్యులు ఆనందకుమార్. తాతారావు వెంకటరావు.వెంకటేశ్వర్లు. చిట్టి వేలు జీవించి కమిటీ గండిమాన పిల్లి గండిమాన పైడ్రాజు. శంకర్. అప్పారావు.తదితరులు పాల్గొనడం జరిగింది




## రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌ను అభినందించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయుకో (బప్పు)ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఘనంగా సన్మానించారు. శనివారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో నూతనముగా నియమింపబడిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయి కోను సాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టించి పనిచేసే వారికి పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపుతో పాటు మంచి పదవులు దక్కుతాయని, ఈ మధ్యకాలంలో నియోజకవర్గంలో పలువురు పొందిన పదవులే అందుకు నిదర్శనమని, పదవులు పొందిన ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.

## ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చి దిద్దుతాం

### – అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం – ప్రతి ఒక్కరికి ఆధునిక వైద్యం అందుతుంది

### – జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర




**పార్వతీపురం, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రిలో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సహాధ్యక్షులు బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగభూషణరావు, ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ నాగశివజ్యోతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు పాల్గొని పలు అంశాలపై అభిప్రాయాలు తెలియజేశారు. సమావేశం అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో ఆసుపత్రికి కావలసిన అన్ని వసతులపై చర్చించడం జరిగిందని అన్నారు. ఆస్పత్రిలో చేపట్టిన అంశాలను, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణను చర్చించామన్నారు. అలాగే ఆసుపత్రికి కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ అవసరం ఉందని, ఇందుకు రూ.5.60 లక్షలు ఖర్చు అవుతుందని, దీనిని ఎన్టీఆర్ వైద్య సేవ నిధుల నుండి మంజూరుకు అనుమతించిందని అన్నారు.

అలాగే కాజువాల్టి, లేబర్ రూమ్, మెటర్నటీ వార్డులలో బెడ్ సైడ్ కర్టెన్‌లను ఏర్పాటు చేయడానికి, మరుగుదొడ్లలో రోగులకు అనుకూలంగా ఉండే కమోడ్లు, ఫ్లష్‌లను మార్పు చేయడానికి, అంబులెన్స్, మహాప్రస్థానం వాహనాలు మరమ్మతులకు, నెలవారి స్టేషనరీ కొనుగోలుకు, ఆపరేషన్ థియేటర్, పేషెంట్లకు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయుటకు, ఫర్నిచర్ పెయింటింగ్, మరమ్మతులు చేయుటకు, విద్యుత్ భద్రతకు ల్యాండ్ స్కాప్ టైలింగ్, చెట్లు కట్టింగ్ చేయుటకు, కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేయుటకు, లిఫ్ట్ ఏడాది మెయింటెనెన్స్ ఇచ్చుటకు ఆసుపత్రి అభివృద్ధి సంఘం అనవధించడం జరిగిందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. అలాగే ఆస్పత్రిలో బెడ్షీట్ నుంచి ఇంజక్షన్ నుంచి అన్ని రకాల మందుల వరకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించడానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సూపర్ స్పెషాలిటీ డాక్టర్లను, న్యూరాలజీ డాక్టర్లను, రేడియాలజీ గురించి ఇదివరకే సెకండ్ హెల్త్ సెక్రెటరీతో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఆసుపత్రిలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్ల పెండింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మన్యం జిల్లా ప్రాంతంలో గల గ్రామీణ ప్రాంత ప్రజలకు, పట్టణ ప్రాంతాల ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పిసిసి మోడల్ లో ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి లేఖ రాయడం జరిగిందని అన్నారు. అయితే దీనికి సంబంధించి అడ్డాపుశీల, లేదా నర్సిపురం దగ్గర 20 నుంచి 25 ఎకరాలలో స్థల సేకరణ జరుగుతుందన్నారు. అతి త్వరలోనే పార్వతిపురం ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. పార్వతిపురం మన్యం జిల్లాకు ప్రధానంగా కావలసింది ఒకటి మెడికల్, రెండోది ఎడ్యుకేషన్ అన్నారు. మొదట మెడికల్ సాధించుకున్నాం, రెండోది ఎడ్యుకేషన్ పరంగా సాధించుకోవాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగానే కొత్తవలసలో గల ఎస్ వి డి కళాశాలను యూనివర్సిటీగా మార్పు చేసేందుకు తగిన ప్రణాళికలో సిద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా జిల్లా ఆస్పత్రిలో ప్రతి రోగికి పూర్తిస్థాయి వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, విజయనగరం, విశాఖపట్నం వంటి ఆసుపత్రులకు రోగులను తరలించకుండా పార్వతీపురం లోనే అన్ని వైద్యసేవలు అందే విధంగా సౌకర్యాలు కల్పించడానికి నేను, జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్, అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఇందులో ప్రైవేటు వైద్యుల, కమిటీ సభ్యుల అభిప్రాయాన్ని కూడా తీసుకోవడం జరిగిందన్నారు.

## విధి నిర్వహనలో ఆలసత్వం వహించరాదు




**పాలకొండ, మేజర్ న్యూస్ :** సబ్ జైల్లో ఉన్న ప్రవర్తన పట్ల దేగ కన్ను వేసి వారి ప్రతి కదలికలను గమనిస్తు ఉండాలని జిల్లా జైలుశాఖాధికారి కె.మోహనరావు అన్నారు. శనివారం పాలకొండ సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేసారు ఖైదీలుతో ఎక్కువ చనువు గా ఉండటం గాని మాట్లాడం చేయరాదు అని జైలు సూపరింటెండెంట్ బి జోగులు మరియు సిబ్బందికి సూచించారు జైలు ప్రాంగణంలో ఎటువంటి మారణాయుదులు గాని మరే ఇతర హానికరం చేసే వస్తువులు అందుబాటులో సబ్ జైలు ఆవరణ రాదు అని తెలిపారు ముఖ్యంగా సిబ్బంది విధిలు నిర్వహాణలో అలసత్వం వహించరాదని చెప్పారు అలాగే ఖైదీలు ఉదయం కాలక ృత్యాలు తరువాత స్నానాలు ముగించికొనేటప్పడు అలాగే ఖైదీలు ఓపెన్ లో ఉన్నప్పుడు భధ్రత దృశ్య చర్చి గేట్ తలుపులు మూసివేయాలని చెప్పారు ఏ ఒక్క సిబ్బంది విధి నిర్వహాణ లో అలసత్వం లేజితనం లేకుండా భాధ్యత గా ఉద్యోగం చేయాలిని సూచించారు జైలు రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమం లో హెడ్ వార్ధర్ రమణయ్య పోలీస్ గార్ధ్ ఏఎస్ఐ శ్రీనివాసరావు జైలు సిబ్బంది నాగరాజు హేమసుందర్ సత్యారావు పోలీసు గార్డ్ జిపిటి నాయుడు హరికృష్ణ, లక్షున్నాయుడు తదితరులు ఉన్నారు.

## "ప్రజలు కోసమే ప్రజా దర్బార్"కార్యక్రమం

### – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మంచినీటి, రోడ్డు సౌకర్యం, భూసమస్య, ముఖ్యమంత్రి సహాయ నిధి తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను అందించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జగదీశ్వరి సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, నాయకులు డొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్ కుమార్, మరడాన తవిటి నాయుడు, గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కె.వి.కొండయ్య, చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎంపీడీవో త్రివిక్రమరావుకు డుమా ఏపీడిగా పదోన్నతి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో పి.త్రిపక్రమరావుకు పార్వతీపురం మన్యం జిల్లా డుమా ఏపీడిగా పదోన్నతి లభించింది. ఈయన గత ఆరు నెలల క్రితమే గుమ్మలక్ష్మీపురం మండలానికి సీతానగరం మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఎంపీడీవోలకు పదోన్నతి అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ అధికారులు కల్పించడం మేరకు ఈయనకు డుమా ఏపీడిగా పదోన్నతి లభించింది.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోస్టర్లు ఆవిష్కరణ**

**తోటపల్లి ఈవో వి.వి.సూర్యనారాయణ, ఆలయ అర్చకులు అప్పలాచార్యులు**






**గరుగుబిల్లి, సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ :** తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి మరియు శ్రీకోదండరామ స్వామి ఆలయాల ప్రాంగణంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా శనివారం ఆఫ్ హెూల్డ్ యాక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్ట్ మరియు దేవస్థానం అధికారులు, టీ టీ డీ ఎస్ టి సభ్యు లు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ మరియు శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి భాగస్వామ్యంతో ఆఫ్ హెూల్డ్ యాక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్యవివాహాలు వ్యతిరేకంగా పోస్టర్లును దేవస్థానం ప్రాంగణంలో అతికించారు. దేవస్థా నం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ, తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చ కులు వి వి అప్పలాచార్యులు, టిటిడిఎస్‌టి సభ్యులు మరియు శ్రీవారి సేవకులతో కలిసి ఇక్కడ బాల్య వివాహాలు జరగవు అని ప్రతిజ్ఞ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెడారపు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ సబ్ జైలును సందర్శించిన డిఎస్పీ రాంబాబు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ డిఎస్పీ ఎం.రాంబాబు శనివారం పాలకొండ సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జైలు ఆవరణ అంతా కలయతిరిగి క్షుణ్ణంగా పరిశీలన చేసారు. వంట గదిని పరిశీలించారు. ఇక్కడ వంట ఖైదీలే చేస్తారా అని సూపరింటెండెంట్ బి.జోగులు అడిగుగా వంట ఖైదిలే చేస్తారని వంట టైం ఒక గార్డ్‌ని డ్యూటీ వేస్తామని చెప్పారు. ఇటీవల కొన్ని దగ్గర్ల జరుగుతున్న సంఘటనలు దృష్టిలో పెట్టికొని విధి నిర్వహాణలో అప్రమత్తంగా ఉండాలి అని సూపరింటెండెంట్‌కి సూచించారు. పోలీస్ గార్డ్‌లో ఎంత మంది ఈన్నారని ఏఎస్ఐ శ్రీనివాసరావుని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యం చర్చ గేట్ తలుపు ఎప్పుడు కూడ మూసివేసి ఉంచాలి అని సూచించారు ఖైదీలు ఓపెన్ లో ఉన్నప్పుడు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని గార్డ్ సిబ్బంది కి జైలు సిబ్బందికి ఎలార్ట్ చేసారు. ఈయనతో పాటు హెడ్ వార్తర్ రమణయ్య సిబ్బంది పోలీస్ గార్డ్ సిబ్బంది ఉన్నారు.

## గిరిజనలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

### - ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా




**బొబ్బిలి సెప్టెంబర్ 06: మేజర్ న్యూస్ :** గిరిజనులు సాగు చేస్తున్న భూములకు సాగు పట్టాలివ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. సాగు పట్టాలివ్వాలని కోరుతూ శనివారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెంటాడ మండలం ఆగూరు రెవెన్యూలోని సర్వే నెంబర్ 239, 240, 241లో సుమారు 57 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములను మెంటాడ మండలం గుడ్డివలస, క్రిందగూడెం, పనుకువానిపేట, గజపతి నగరం మండలం సిగడంవలస, రాయవలస, ఎర్రాడవలస గ్రామాలలో నివసిస్తున్న 80 గిరిజన కుటుంబాలు సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. ఆయా భూములకు జామి మండలానికి చెందిన బండారు సంజీవరావు నకిలీ పత్రాలతో భూములను స్వాహా చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. అటవీ భూములుగా రెవెన్యూ అధికారులు గుర్తించినప్పటికి నకిలీ రికార్డులను రద్దు చేయడం లేదన్నారు. అటవీశాఖ అధికారులు గిరిజనులను భయపెట్టి సంజీవరావుకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. నకిలీ రికార్డులను రద్దు చేసి సంజీవరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు సాగు పట్టాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

## నవ్య సమాజానికి మార్గదర్శి, దిక్సూచి గురువు

### - ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కాపుగంటి శ్రీనివాస్



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** కన్నవారు నడక నేర్పితే గురువు నడత నేర్పుతాడు. భవితకు బాటలు వేసే బాల్యాన్ని తీర్చిదిద్దే గురువు భగవంతుడే అని, నవ్య సమాజానికి మార్గదర్శి, దిక్సూచి గురువు అని విజయనగరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయనగరంలో ఒక ప్రైవేట్ అతిథి గృహంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆకుపచ్చని పచ్చిక బయళ్లను తరగతి గదులుగా మార్చి శాంతినికేతనాన్ని స్థాపించిన రవీంద్రనాథ్ ఠాగూర్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ రంగంలో సేవలు అందిస్తున్న 30 మంది ఆర్యవైశ్యులను సతీసమేతంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో తెలుగు కీర్తి పురస్కారం పొందిన సముద్రాల గురు ప్రసాద్, తాజాగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన గిరిజా ప్రసన్న దంపతులను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కాపుగంటి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపకులు వెత్సా సత్యన్నారాయణమూర్తి, అధ్యక్షులు తవ్వా మోహనరావు, కార్యదర్శి బోండారమేష్, కోశాధికారి ఇమ్మిడిశెట్టి సత్యనారాయణ, ముమ్మిడి శెట్టి సత్యనారాయణ, డిమ్స్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీకే రుణాలు అందించడమే సెంట్రల్ బ్యాంక్ లక్ష్యం

### - తక్కువ వడ్డీకే రుణాలు - డిపాజిట్లపై అధిక వడ్డీ - ఏజీఎం శ్రీనివాస నాయుడు వెల్లడి



**మెంటాడ,సెప్టెంబర్ 6మేజర్ న్యూస్ :** తక్కువ వడ్డీతో రుణాలు అందించడమే ది జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఏజీఎం అరసాడ శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంక్ విజయనగరం ఆదేశాల మేరకు చల్లపేట బ్రాంచి ఆఫీస్ సిబ్బంది తో మెంటాడ వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో విశ్రాంత ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే రుణాలు అందిస్తుందని చాలామంది అపోహ పడుతున్నారు. చల్లపేట సెంట్రల్ బ్యాంక్ బ్రాంచి లో ఖాతాదారులకు అనేక రకమైన రుణాలు తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పింఛన్ యోజన, చెక్ బుక్ సదుపాయం, రూపే డెబిట్ కార్డ్ ( పరిమితి లేని లావాదీవేలు ఉచితంగా), ఆన్లైన్ ఫండ్ ట్రాన్స్ ఫర్ సదుపాయాలతో పాటు వ్యక్తిగత లోన్లు, ట్రాక్టర్ లోన్లు, మైనర్ ఇరిగేషన్( బోర్లు), క కోళ్ల ఫారం, మేకలు గొర్రెలు రుణాలు, పొదుపు సంఘాలకు రుణాలు, సహకార విద్యా రుణం, గృహ తనఖారుణం, గృహ నిర్మాణం కొరకు రుణాలు, చిరు వ్యాపారాలకు రుణాలు నాబార్డ్ నిబంధనలు అనుసరించి సబ్సిడీ కూడా అందించడం జరుగుతుందని శ్రీనివాస్ నాయుడు ఖాతాదారులకు వివరించారు. ఖాతాదారులు పెద్ద సంఖ్యలో చేర్పించాలని, డిపాజిట్లు అధిక మొత్తంలో సేకరించాలని సిబ్బందికి అయన సూచించారు. విశ్రాంతి ఉపాధ్యాయులను దుస్సాలులతో సత్కరించారు. ఉపాధ్యాయుల ద్వారా ప్రతి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ గొర్లె ముసలి నాయుడు, చల్లపేట బ్రాంచి మేనేజర్ పాండ్రంకి శ్రీనివాసరావు, పిఎసిఎస్ సీఈవో వెంపడాపు ప్రసాదరావు, సన్మాన గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు గండ్రేటి అప్పలనాయుడు, మండల తిరుపతరావు,ముగడ ప్రభాకర్ ఆచారి, వెల్లి పైడి పు నాయుడు, బ్రాంచి సూపర్వైజర్ నారాయణరావు, పి చిరంజీవి, పి విశ్వేశ్వరరావు మండల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

### - జన్మభూమి కొవ్వాడకు రూ.1.05లక్షల ఆర్థిక సాయం - నియోజకవర్గ వ్యాప్తంగా రూ.10.20 లక్షల ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్ర ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. స్వగ్రామమైన జన్మభూమి అయిన కొవ్వాడకు వీధి వీధినా విగ్రహాలను ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ నిర్వాహకులకు భారీ ఆర్థిక సహాయాన్ని చేసిన కోట్ల రఘు, అదే రీతిలో నియోజకవర్గ వ్యాప్తంగా గణపతి విగ్రహాల ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ నిర్వాహకులకు చందాల రూపంలోరూ.10.20 లక్షల వరకు హార్దిక సాయం చేస్తూ తన సేవా నిరతిని, భక్తి భావాన్ని చాటుకున్నారు. మండలంలోని కొవ్వాడ పంచాయతీకి చెందిన జనసేననేత, యువ సర్పంచ్ అయిన కోట్ల రఘు గత కొన్ని ఏళ్లగా తన మాతృభూమి అయిన కొవ్వాడ పంచాయతీకే కాకుండా నెల్లిమర్ల నియోజకవర్గం వ్యాప్తంగా పలు సామాజిక, ఆర్థిక సేవా కార్యక్రమాలను విస్తరిస్తూ వచ్చారు. అందులో భాగంగా ఇటీవల తొమ్మిది రోజులపాటు సాగిన గణపతి నవరాత్ర ఉత్సవాలకు గణపతి నవరాత్ర మహోత్సవ నిర్వాహక కమిటీలను ప్రోత్సహిస్తూ చందాల రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. గత కొన్ని ఏళ్ల నుంచి పలు సామాజిక సేవా కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టిన రఘు మానవీయ కోణంలో ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సహకారాన్ని అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు దేవాలయాల నిర్మాణాలకు కూడా లక్షలాది రూపాయలను ఆర్థిక సహకారాన్ని అందిస్తూ తన భక్తి భావాన్ని చాటుకున్నారు. తాజాగా గణపతి నవరాత్ర ఉత్సవాల గాను తన మాతృభూమి అయిన కొవ్వాడ పంచాయతీకి పలు వీధుల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలకు రూ.1.05 లక్షల ఆర్థిక సహకారాన్ని అందించగా, నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన విగ్రహ కమిటీల రూ.10.20లక్షల వరకు చందాల రూపంలో భారీగా ఆర్థిక సాయం చేసి కోట్ల రఘు తన భక్తి భావాన్ని చాటుకున్నారు.

## సమాజ నిర్మాతలు గురువులే



**బాడంగి, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** గురుపూజోత్సవం సందర్భంగా బాడంగి జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. స్థానిక సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనివాసరావు గ్రామ ప్రజల తరపున ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యావంతుల సమాజ నిర్మాణంలో గురువులే ప్రధాన పాత్ర పోషిస్తారని, అందుకే వారిని గ్రామ పెద్దలుగా గౌరవించడం తమ కర్తవ్యమని పేర్కొన్నారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తమ అభిమాన ఉపాధ్యాయులను విద్యార్థులే సత్కరించడం విశేషం.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. దత్తి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్ లైన్ మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** తాగునీటి పైప్ లైన్ మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టి నీటి సరఫరా చేయాలని చైర్ పర్సన్ బంగారు సరోజిని అన్నారు. అగురు వీధి పంప్ హౌస్ పైప్ లైన్ మరమ్మత్తులను శనివారం కమిషనర్ జయరాంతో కలిసి ఆమె పరిశీలించారు. పైప్ లైన్ మరమ్మత్తులు కారణంగా గత ఐదు రోజులుగా 5,6,10 వార్డుల పరిధిలోని అగురు వీధి, జంగాల వీధి, సువ్వాని వీధి, నాయుడు కాలనీ, యాత వీధిలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో చైర్ పర్సన్ పైప్ లైన్ మరమ్మత్తులు పరిశీలించి మరమ్మత్తులు వేగవంతం చేసి తాగునీరు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అప్పికొండ రవికుమార్, బంగారు శంకరరావు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని యోగా టీచర్ ఎం సంతోషి భారతి చెప్పారు. నెల్లిమర్ల పట్టణంలోని శ్రీ ఆదిత్య విద్యాలయంలో శనివారం యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యాంత్రిక కాలంలో జీవణ ప్రమాణం తగ్గిపోతుందని చెప్పారు. యువత హార్ట్ అటాక్ తో మృత్యువాత పడుతున్నారని, చిన్న వయస్సులోనే రోగాలు చుట్టుముడుతున్నాయని చెప్పారు. యోగా చేస్తే రోగాలు దరిచేరవని, జీవణ ప్రమాణం పెరుగుతుందని చెప్పారు. యోగాతో ఒత్తిడిని తగ్గించొచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి అమృత, కరస్పాండెంట్ వి సూరిబాబు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం





**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురం లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని చక్కగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు వి. గోపాలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రకాశం గావించి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని సభకు తెలియజేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యావేత్త, తత్వవేత్త అని కొనియాడారు. తర్వాత విద్యార్థులు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పై మాట్లాడారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.దాలి నాయుడు మాట్లాడుతూ"రాధాకృష్ణన్ పేద కుటుంబంనుండి భారత రాష్ట్రపతి వరకు ఎదిగిన జీవిత చరిత్రను వివరించారు. ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, విశ్వవిద్యాలయ ఉపకులపతిగా వారు దేశానికి సేవలు అందించారని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం విద్యార్థులు గురువులను గౌరవిస్తూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయ కార్యదర్శి ఆర్.ప్రభాకర్ రావు, దమయంతి మేడం, శర్మ తదితరులు పాల్గొని విద్యార్థులకు కొన్ని మార్గదర్శనాలను చేశారు. పిడి శ్రీదేవి,పిఈటి రామారావులు విద్యార్థులను క్రమశిక్షణతో పాల్గొనేటట్టు సభను ఏర్పాటు చేశారు. డాక్టర్ సర్వేపల్లి స్ఫూర్తితో ఉపాధ్యాయులంతా పనిచేయాలని ప్రధానోపాధ్యాయులు గోపాలనాయుడు ఉపాధ్యాయులకు ఉద్బోధించారు.

# చెరువును కాజేయడానికి కొంతమంది యత్నం

## – తంగుడిబిల్లి రైతులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** మండలంలోని తంగుడుబిల్లి గ్రామ పరిధిలో ఉన్న చెరువును కాజేయడానికి కొంతమంది యత్నిస్తున్నారని పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన అప్పలనాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నారాయణరావు, మాజీ సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ నెల్లిమర్ల-రణస్థలం ప్రధాన రహదారిని అనుకుని ఉన్న సర్వే నంబర్ 72/1 లో 2.4 ఎకరాల విస్తీర్ణం గల చెరువు ఉందన్నారు. ఆ చెరువు కింద కొంత ఆయకట్టు ఉందని చెప్పారు. అలాగే పక్షులకు, గోవులకు తాగునీటికి ఆ చెరువే ఆధారమని పేర్కొన్నారు. ఈ చెరువును కాజేయడానికి తప్పుడు పత్రాలు సృష్టించి, జిరాయితీగా మార్చేందుకు చూస్తున్నారని తెలిపారు. ఈ చెరువులో గతంలో ఉపాధి పనులు నిర్వహిస్తే ప్రభుత్వపరమైతుందని ఆక్రమణదారులు బిల్లులు కాకుండా అడ్డుకున్నారని చెప్పారు. ఆక్రమణను అడ్డగించిన రైతులపై కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంతో సంబంధం లేని ఉద్యోగులను కేసుల్లో ఇరికించాలని ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. 2020లో కూడా సదరు చెరువును ఇదే విధంగా చదును చేసేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నామని గుర్తు చేశారు. ఆ చెరువు గ్రామస్తుల ఉమ్మడి ఆస్తి అని, దాన్ని పరిరక్షించే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని రైతులు పేర్కొన్నారు. తహసీల్దారును కలిసి, సమస్యను వివరించారు.

# వీధి కుక్కల శస్త్ర చికిత్సల ఆర్గాన్స్ శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలన : కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 5: మేజర్ న్యూస్ :** నగరంలో వీధి కుక్కలకు చేపట్టిన శస్త్ర చికిత్సలలో సేకరించిన ఆర్గాన్స్‌ను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించడం జరిగింది. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో స్థానిక గ్రంధి కిత్తన్న కోనేరు వద్ద ఉన్న డాగ్ షెడ్ లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ వర్గాలకు చెందిన జంతు సంక్షేమ ప్రేమికుల సంఘాలు, అధికారుల సమక్షంలో మొత్తం 2015 కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలతో పాటు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ కూడా వేయించే ఏర్పాట్లు చేశారు. సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ కయల్ టు ఏనిమల్స్, స్నేహ ఏనిమల్ వెల్ఫేర్ సొసైటీ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబ మూర్తి, పశువర్ధక శాఖ ఏడి కెవి వెంకట రమణ, పారిశుధ్య పర్యవేక్షకులు, వెటర్నరీ సర్జన్ సమక్షంలో ఈ తరహా శస్త్ర చికిత్సలు నిర్వహించి వాటి ఆర్గాన్స్‌ను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ మే ఆరో తేదీ నుంచి ఈనెల రెండో తేదీ వరకు కుక్కలకు చేపట్టిన శస్త్ర చికిత్సలలో సేకరించిన ఆర్గాన్స్ ను కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించి, ధ్రువీకరించి, శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించడం జరిగిందన్నారు.

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)

# ఫ్లెక్సీలు చింపడం అన్యాయం



**బొబ్బిలి, సెప్టెంబర్ 06: మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినోత్సవం సందర్భంగా బొబ్బిలి పట్టణంలో పార్టీ అభిమానులు ఆనందంగా బ్యానర్లు ఏర్పాటు చేశారు. అయితే విచారకరంగా, శుక్రవారం రాత్రి సమయంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆ బ్యానర్లను చించివేసి, దుశ్చర్యలకు పాల్పడ్డారు. బొబ్బిలిలో ఎన్నడూ లేని ఇలాంటి నీచ సంస్కృతి చోటుచేసుకోవడం చాలా బాధాకరం.ఎప్పుడో ఎన్నికల సందర్భంలో ఇలాంటి ఘటనలు ఒకటో అర జరగడం సహజమే కానీ, ఇప్పుడు ఇలాంటి పనులు చేయడం చాలా దురదృష్టకరం.ఇటువంటి పనులను పార్టీలకు అతీతంగా ఖండించడం మనందరి బాధ్యత. లేకపోతే ఇలాంటి వారిని మనం పెంచి పోషించినట్లే అవుతుంది.కాబట్టి, ఇటువంటి చర్యలపై పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము. బొబ్బిలిలో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని కాపాడుకుందాం. ప్రజలందరూ మంచి విలువలతో ముందుకు సాగుదాం అని వైయస్సార్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొద్దల సత్యనారాయణ తెలిపారు.

# మాయదారి విష జ్వరం.. మహిళ ప్రాణం తీసింది..

## – కౌలువాడ గ్రామంలో డెంగీ జ్వరంతో మహిళ మృతి

## – వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ గ్రామస్తులు ఆందోళన



భోగాపురం, సెప్టెంబర్ 6: మేజర్ న్యూస్ : వాతావరణంలో వస్తున్న మార్పులో అధికారుల పర్యవేక్షణ లోపమో.. తెలీదు గాని విష జ్వరం వాటిల్లి ఓ మహిళ ప్రాణాన్ని పొట్టను పెట్టుకుంది. భోగాపురం మండలం కౌలువాడ గ్రామానికి చెందిన మైనపు మంగ(28) డెంగీ జ్వరంతో గత మూడు రోజుల క్రితం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అక్కడ వైద్యం అందుతుండ గానే ఆమెలో వచ్చిన కొన్ని మార్పులతో భయాందోళన చెంది ఇంటికి తీసుకొచ్చారు. చీడపీడ గాలులు సోకడం వల్లే ఇలా జరిగిందంటూ ఇంట్లో కుటుంబ సభ్యులు అశ్రద్ధ చేశారు. దీంతో శనివారం జ్వరం తీవ్రత పెరిగి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో తగరపువలస ఎన్నారై ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మహిళ మృతి చెందడం పై ఆయా కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా రోదించారు. ఈమెకు భర్త నరసింహులు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గ్రామంలో విష జ్వరాలు ఉన్నాయని, ప్రతి ఇంట్లో రెండు మూడు కేసులు ఉన్న వైద్య సిబ్బంది ఎవరు పట్టించుకోవడం లేదంటూ ఆయా గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వరాలు తీవ్రతని కట్టడి చేస్తారని కోరారు.

# సచివాలయ ఉద్యోగుల నిరసన




**చీపురుపల్లి సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ :** పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ డివిజన్ పరిధిలో సచివాలయం ఉద్యోగులు శనివారం నల్లబ్యాడ్జిలు ధరించి విధుల్లో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. సచివాలయం కార్యదర్శులతో పాటు మిగిలిన సిబ్బంది నిరసనలో పాల్గొన్నారు. మనమిత్ర యాప్ లో ఉన్న 646 సేవలకు సంబంధించి ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ప్రతి ఇంటికి ఒక్క సర్వీస్ అందించాలన్న నిబంధనలు సిబ్బందికి పని ఒత్తిడికి గురిచేసే విధంగా ఉన్నాయని వారు పేర్కొంటున్నారు. మన మిత్ర యాప్ లో కేవలం 13 సర్వీస్ లు మాత్రమే ప్రజలకు ఉపయోగపడతాయని సచివాలయం ఉద్యోగులు పేర్కొంటున్నారు. పని ఒత్తిడి కారణంగా మిగిలిన పనులు సకాలంలో నిర్వహించలేకపోతున్నామని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులకు పని భారం తగ్గించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## మెరుగైన వైద్యసేవలను అందించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, సెప్టెంబరు 06, మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో మెరుగైన వెద్యసేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. శృంగవరపు కోట నియోజకవర్గ పరిధిలోని వైద్యారోగ్య, పశు సంవర్ధకశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో కలెక్టరేట్‌లో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

పిహెచ్‌సి, సిహెచ్‌సిల ద్వారా అందిస్తున్న వైద్యం, గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా అందిస్తున్న సేవలపై ఈ సందర్భంగా సమీక్షించారు. అదేవిధంగా పశు సంవర్ధక శాఖ ద్వారా గ్రామీణ ప్రజలకు అందుతున్న వైద్యసేవలను ఆరా తీశారు. సిబ్బంది, మందులు, ఇతర సదుపాయాలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు.

సిబ్బంది అంతా అంకితభావంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్.జీవనరాణి, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ దామోదరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో దగా పడ్డ దళితులు

**– వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన వెల్లడి**



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం తప్ప దళితులకు ఒరిగిందేమీ లేదని వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాస రావు కూటమి ప్రభుత్వ తీరును తప్పు బట్టారు. పూసపాటిరేగ లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 15 నెలలు అయినప్పటికీ దళితులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్రం లో రెడ్ బుక్కు రాజ్యాంగం అమలు చేయడం తప్ప దళితుల సంక్షేమంగాని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు గాని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. దళితులకు కనీసం రాయితీలు అందించలేని నిస్సహాయక స్థితిలో కూటమి ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో దళితుల మానభంగాలు, హత్యలు తప్ప దళితులను ఆదుకోలేని దయనీయ స్థితిలో ఉందంటూ కూటమి ప్రభుత్వ తీరును దుయ్యబెట్టారు.

### బాడంగి కేజీబీవీ పాఠశాలలో

## సంకల్పం కార్యక్రమం



**బాడంగి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** బాడంగి కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం పోలీసులు సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, ఎస్ఐ జె.తారకేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నారాయణరావు విద్యార్థినులకు మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే హానికర ప్రభావాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ భద్రత,పాక్సో చట్టం వంటి అంశాలపై విశదీకరించారు. అలాగే శక్తి వారియర్ గ్రూపులు, స్వీయ రక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి విద్యార్థులు ఈ అవగాహన అంశాలను ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బాడంగి పోలీస్ సిబ్బంది కేజీబీవీ ప్రిన్సిపాల్ జి. హరిత, టీచర్స్ పాఠశాల విద్యార్థినులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**చీపురుపల్లి సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ :** ఈనెల 21న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం విజయవంతం చెయ్యాలని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు శనివారం పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం రామవరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరగనుందని అప్పారావు తెలిపారు. జిల్లాలో గల దళిత బహుజన వాదులు అందరూ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్ సైనిక్ వ్యవస్థాపకులు బి వి రమణ, వర్రీ రమేష్, పాండ్రంకి మురళి, పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు మిరియాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నిలబడుతుంది

### ఈ నెల 9వ తేదీన ఎరువులు కోసం మహా ధర్నా : జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు



**బొబ్బిలి, సెప్టెంబర్ 06: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు అందించడం లో విఫలం అయ్యిందని, అందుకు నిరసనగా ఈనెల 9 వ తేదీ మంగళవారం మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షతన కార్యకర్తలు, అభిమానులు, ముందుగా శ్రేయోభిలాషులు తో సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే శంభంగి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కరువు ఉంటుందని, వీరు ఇద్దరు కవల పిల్లలు అన్న విషయం అందరికి తెలిసిందే అని ఎద్దేవాచేశారు. అనంతరం మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ గత అయిదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో ఎరువుల కొరత లేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు చిన్న శ్రీను మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ను నిర్వీర్యం చేయడం జరిగిందని తెలిపారు. రెండు రైతు భరోసా కేంద్రాల కు ఒక సిబ్బందిని ఏర్పాటు చేయడం వలన ఎక్కడ ఉన్నది తెలియని పరిస్థితి ఉందని అన్నారు. అలాగే జిల్లాలో అధికారుల కు ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం లేకపోవడం చూస్తున్నామని చెప్పారు.గత అయిదేళ్లలో ఏప్రిల్,మే నెలల్లో వ్యవసాయం విషయం లో జిల్లా లో రివ్యూ నిర్వహించడం ద్వారా ఎరువులు,ఈ క్రాఫ్, పంటలకు ఇన్సూరెన్స్ వంటి వాటిపై చర్చలు జరిగాయని చెప్పారు. నేడు జిల్లాలో ఆ పరిస్థితులు లేవని చెప్పారు. ఈ నెల 9 వ తేదీన జరుగనున్న ధర్నా కార్యక్రమానికి గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, పట్టణం నుంచి రైతులు అధిక సంఖ్యలో బొబ్బిలి వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం వద్దకు రావాలని కోరారు. ఇక్కడ నుంచి మంగళవారం ఉదయం 10 గంటల కు బయలు దేరి గాంధీ బొమ్మ మీదుగా రైల్వే రోడ్డు జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం బొబ్బిలి ఆర్డీవో కార్యాలయం వద్ద చేరుకుని వినతి పత్రం అందజేయడం జరిగుతుందని చిన్న



శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల జెడ్పీటీసీలు, ఎంపిపి లు, సమన్వయకర్తలు, సర్పంచ్ లు, కౌన్సిలర్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

## ఎరువుల కొరత లేకుండా చర్యలు : ఏఓ హరి కృష్ణ




**లక్కవరపు కోట సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలం లో రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎల్ కోట వ్యవసాయశాఖ అధికారి డాక్టర్ హరి కృష్ణ తెలిపారు గని వాడ లో యూరియా దొరకక వెను తిరిగిన రైతుల అనే శీర్సికన వచ్చిన వార్తలలో వాస్తవం లేదని ప్రతి రైతుకు ఒక యూరియా బస్తా ఇస్తున్నామని వ్యవసాయ యూనివర్సిటీ వారు తెలిపిన నార్మ్స్ ప్రకారం ఒక ఎకరకి 70 కేజీ లు మూడు దపాలు గా వేస్తే సరిపోతుంది అని కానీ రైతులు ఆలా కాకుండా అధికంగా యూరియా వేస్తున్నారుఅని దీని వలన పంటకు నష్టమే తప్ప లాభం ఉండదు అన్నారు మండలం లో 8700 ఎకరాలు కి గాను 600 మెట్రిక్ టన్నులు రావాల్సి ఉండగా మొదటి దపాగా 249 మెట్రిక్ టన్నులు రావడం జరిగింది అని ప్రతి రైతు భరోసా కేంద్రం కి యూరియా సరఫరా చేసి రైతు ఒన్ బి అదారంగా అవసరం వున్నా ప్రతి రైతుకి ఒక బస్తా ఇప్పటి వరకు ఇచ్చామన్నారు మొదటి దఫా కి సరి పడా యూరియా మండలం కి వచ్చింది అని రెండో దఫా మూడవ దఫా రావాల్సి ఉందన్నారు రైతులు అవగాహన లోపం వలన ఎక్కువ యూరియా కోసం లేదా యూరియా దొరకదు ఏమో అన్నా భయం కారణం గా అధిక యూరియా కొనాలని కొన్ని చోట్ల చూస్తున్నారు అన్నారు మండలం లో ఎటువంటి అవకతవ వకలకు తావు లేకుండా అధిక రెట్ల కి యూరియా అమ్మకుండా అర్హత వున్నా ప్రతి రైతుకు సక్రమంగా సకాలంలో యూరియా అందించేందుకు ఉన్నత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఏ ఓ తెలిపారు నానో ఎరువు పంటకు వాడటం వలన ఈ యూరియా తో అవసరం ఉండదు అని ఈ రెండు రోజుల్లో నానో ఎరువు రైతులకు అందుబాటులోకి వస్తుంది అన్నారు ఇది కూడా యూరియా ఇచ్చే శక్తిని పంటకు ఇస్తుంది అన్నారు గని వాడ లో యూరియా అధికార పార్టీ వారికి మాత్రమే ఇచ్చారు అనే వార్త పట్ల విచారణ చేస్తామని తెలిపారు రైతులకు అందరికి యూరియా ఇతర ఎరువులు సక్రమంగా ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు అధిక రసాయన ఎరువులు వాడటం వలన వచ్చే లాభం కంటే నష్టం ఎక్కువ అని ఎరువులు మితంగా సరిపడా మాత్రమే వాడాలి అన్నారు

## ఎల్.కోటలో ఎడ్ల బండిపై ఊరిగిన బొజ్జ గణపయ్య

**లక్కవరపుకోట, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎల్కోట మేజర్ పంచాయతీ గవర వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడు శనివారం నాటు బండి పై ఊరేగుతూ నిమజ్జనానికి బయలుదేరారు ఇక్కడ ఏర్పాటు చేసిన వినాయకుడు అచ్చమైన ప్రకృతి వడిలో తాటాకుల ఇంట్లో పూజలు అందుకుని ఈరోజు మేళతాళాల మధ్య నాటు ఎడ్ల బండి పై నిమజ్జనానికి బయలుదేరడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది ఈ నిమజ్జన భజన కార్యక్రమంలో గవర వీధికి చెందిన పెద్దలు పిల్లలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రసాద పంపిణీ చేస్తూ గ్రామంలోని అన్ని వీధుల్లో వినాయకుని ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో కోలాటాలు ఆడుతూ యువత నృత్యం చేస్తూ స్వామి వారిని నిమజ్జనం కి సాగ నంపారు శ్రీ గౌరీ సేవా సంఘం సభ్యులు ఈ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు ఈ ఊరేగింపులో రాష్ట్ర గౌర కార్పొరేషన్ డైరెక్టర్ మల రామకృష్ణ గౌరీ సేవా సంఘం సభ్యులు దొడ్డి నాగార్జున సింగపూర్ రమేస్ దొడ్డి జగదీష్ ప్రసాదు హరి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.





# పక్కా గృహ నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి

పెద్దూరు కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి హౌసింగ్ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు, మరిశర్ల భాస్కరరావులు





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రస్తుతం నిర్మాణం చేపడు తున్న పక్కా గృహాలను త్వరిత గతిన పూర్తి అయ్యేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచా యతీ పరిధిలోని కాలనీలో నిర్మాణం చేపడుతున్న పక్కా గృహాలను శనివారం మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రస్తుతం ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధి దారులకు ఎంపీడీవో జి పైడితల్లి తగు సూచనలు సలహాలను అంద జేశారు. అనంతరం ఎంపిడిఓ పైడి తల్లి మాట్లాడుతూ పెద్దూరు కాలనీ లో నిర్మాణం చేపడుతున్న పక్కా గృహాలను నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పక్కా గృహాలు నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని ఏ ఈ అఖిల్ నాయుడుకు సూచించారు. మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు మాట్లాడుతూ పెద్దూరు, సన్యాసిరాజుపేట, గ్రామ పంచాయతీల పరిధిలోని కాలనీల్లో ప్రస్తుతం పక్కా గృహాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఈపరిశీల నలో గృహ నిర్మాణ శాఖ వర్కు ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావు వున్నారు.

# మహిళలకు శక్తి యాప్ వజ్రాయుధం వంటిది

## – శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనివాసరావు వెల్లడి – ఉపాధ్యాయులు ఏగేటి శంకర్రావు, మన్మధరావు

## – ఉల్లిభద్ర పాఠశాలలో మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** మహిళలకు శక్తి యాప్ వజ్రాయుధం వంటిదని... ఈమేరకు ప్రభు త్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను అందుబాటు లోకి తేవడం జరిగిందని శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనువాసరావు అన్నారు. పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్పి ఎస్వి. మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మండ ల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శనివారం శక్తి యాప్ ,మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాల నివారణ సైబర్ నేరాలు బారిన పడకుండా చేపట్ట వలసిన చర్యలు, ఫోక్సో చట్టము తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఎస్ఐ శ్రీనువాసరావు మాట్లాడు తూ ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930కి కాల్ చేయాలని,మత్తు పదా ర్థాలకు సంబంధించి ఏదైనా సమాచా రం తెలిస్తే 1972 సమాచారం, మహి ళల రక్షణ కొరకు శక్తి యాప్ లేదా 112 కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు, యువత, డ్రగ్స్ బారిన పడకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన ముఖ్య మనే భావనతో అవగాహన కల్పిం చేందుకు గాను అవగాహన సదస్సులు నిర్వహిం చడం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు ఏగేటి శంకర్రావు, బి మన్మధ రావు, పి.వెంకటనాయుడు, ఐ శాంతి కుమారి, కె.తిరుపతి, శక్తి టీం మహిళా కానిస్టేబుల్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై పిల్లలకు అవగాహన కల్పించాలి

## – రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదరరావు అన్నారు. గరుగుబిల్లి డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సుకు జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సోచట్టం, గుడ్-బ్యాడ్ టచ్ వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు. పిల్లలు బయట ఎలా ప్రవర్తించాలి, అపరి చితుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో గురుకులంలోని విద్యా ర్థులకు సూచించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని న్యాయాధికారి అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు స్నేహితులుగా సోదరభావంతో మెలిగి దేశభక్తి కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలుగు నష్టా లు, సమస్యలు తెలియజేస్తూ వాటిని ప్రోత్సహించిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టంపై వివరించారు. అమ్మాయిలకు ఎలాం టి ఇబ్బందికర పరిస్థితి తలెత్తినా అది కచ్చితంగా తల్లితో చెప్పాలని జడ్జి సూచించారు. మేం ఏం చేయలేం అని నిస్సహాయ స్థితి నుంచి మేం ఏదైనా చేయగలమనే ధైర్యం ఆడ పిల్లల్లో రావాలని పేర్కొన్నారు. ఏదైనా స్పర్శ మీకు అసౌకర్యంగా అనిపిస్తే, అది చెడు స్పర్శ అని గుర్తించాలన్నారు. మీకు అసౌకర్యం కలిగించిన దాని గురించి తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులకు చెప్పాలని విద్యార్థినులకు సూచించారు.

పిల్లలకు తమ శరీరంపై హక్కు ఉందని, ఎవరూ వారి అనుమతి లేకుండా తాకకూడదనే విషయాన్ని ఆడపిల్లలు గ్రహించాలని అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. పిల్లల భద్రతపై తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు తిమిటి జోగారావు, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. వెంకటరావు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఫకృద్దీన్, గురుకుల కళాశాల ప్రిన్సి పాల్ రజని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్యమే వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలనే కూటమి ప్రభుత్వం నిర్ణయం ఉపసంహరించుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. పీపీపీ విధానం వల్ల వైద్యం, వైద్య సేవలు,వైద్య విద్య మరింత ఖరీదు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో తక్షణమే బదిలీ ఐన "డ్వామా " పీడీని "రిలీవ్"చేసి బదిలీ ఐన జిల్లాకు పంపాలని, మన్యం జిల్లాకు రెగ్యులర్ డీఈవో, పార్వతీపురం ఐటిడిఎకు రెగ్యులర్ డీడీను నియమించాలని డిమాండ్ చేశారు.

# చింతలగూడ వీధి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని చింతలగూడ వీధి ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల మానేజర్ బేతా కృష్ణమూర్తి నాయుడు, ప్రధాన ఉపాధ్యాయులు కుమార స్వామిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలను బోధించారు. ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో పాఠ శాల మేనేజర్ కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతి అయిన తరువాత కొందరు శిష్యులు మరియు మిత్రులు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించేందుకు వెళ్ళినప్పుడు నాపుట్టిన రోజును వేరుగా జరిపే బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తే నేను ఎంతో గర్విస్తానని చెప్పి ఉపాధ్యాయ వృత్తి పట్ల తనకు ఉన్న ప్రేమను చాటుకున్నారన్నారు. రాధాకృష్ణన్ భారతదేశానికి రాష్ట్రపతి కాకముందే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వాలంటీర్లు సునీత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# లక్కగూడ లో 61 లక్షలతో ఇంటింటికి కొలాయి పథకం మంజూరు

## – కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి చొరవతో మంజూరు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, లక్క గూడ పంచాయతీలో 61 లక్షలతో ఇంటింటికి కొలాయి పథకం మంజూరైనట్లు కురుపాం ఏఎంసీ చైర్మన్, లక్కగూడ మాజీ సర్పంచ్ ఖద్రక కళావతి తెలిపారు. కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు తోక జగదీశ్వరి చొరవతో ఈ పథకం మంజూరు అయిందని ఆమె తెలిపారు. పంచాయతీ కేంద్రంలో 40,000 లీటర్ల రక్షిత మంచినీటి పథకంతో పాటు సుమారు 250 కులాయి కనెక్షన్లు మంజూరు అయ్యాయని అన్నారు. నిధులు మంజూరైన వెంటనే ఆయా పనులను ప్రారంభిస్తామని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు రక్షిత మంచినీటి పథకం ట్యాంకు నిర్మాణం కొరకు స్థల పరిశీలన కూడా నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కగూడ సర్పంచ్ బిడ్డిక సూర్యారావు తదితరులు ఉన్నారు.

# ఈ నెల 15న రక్తదాన శిబిరం

**సీతంపేట సెప్టెంబర్ 6మేజర్ న్యూస్ :** ఈనెల 15వ తేదీన సీతంపేట, ఐటిడిఏలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరం పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 15వ తేది ఉదయం 10 గంటలకు సీతంపేట ఐటిడిఎలోని ఎస్.ఆర్.శంకరన్ మీటింగ్ హాల్ ఆవరణలో నిర్వహించబడును. ఈ మెగా రక్తదాన శిబిరంలో ఐటీడీఏ పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరియు సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపక సిబ్బంది అదే విధంగా సీతంపేట ఐటిడిఎ పరిధిలోని గిరిజన యువత, ప్రజలు అందరూ పాల్గొని రక్తదానం చేసి ఈ రక్తదానం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా పీవో తెలిపారు. వివరాలకు 9392 917704, 8790410073 నంబర్లకు సంప్రదించాలని పీవో తెలిపారు.

# రక్త, నేత్ర, అవయవాల దానంపై ప్రచారం




**చీపురుపల్లి సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ :** నేత్ర, రక్త, అవయవాలు దానం మహాదానమని స్థానిక మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు అన్నారు. శనివారం మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించి నేత్రదానం, రక్తదానం, అవయవ దానం పట్ల అవగాహన కల్పించారు. నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా నేత్రదానంపై అవగాహన ప్రచార పత్రాలు ప్రభుత్వ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధీర్, వైద్యులు తిరుపతిరావు, రాజ్ కుమార్, రెడ్ క్రాస్ టెక్నీషియన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# 10.30 కోట్లతో 44 పనులు మంజూరు

**– సీఆర్ ఏఈ రమేష్**



**రామభద్రపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలంలో 22 పంచాయతీల్లో 10.62 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు మంజూరైనట్టు పంచాయతీరాజ్ ఏఈ రమేష్ తెలిపారు. మండల ఇంజనీరింగ్ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీల్లో డబ్ల్యుబీఎం రోడ్లు, మెటల్ రోడ్లు, బీటీ రోడ్లుతోపాటు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్స్ మంజూరయ్యా యని తెలిపారు. ఆరికతోట, ఇట్లామామిడిపల్లి, బూసాయవలస, మామిడివలస, కోటశిర్లాం, జన్నివలస, కొండకెంగువ, రామభద్రపురం, మిర్తివలస, రావివలస గ్రామాల్లో ఈ పనులు మంజూరయ్యాయని, వీటిని త్వరలో మొదలు పెడతామన్నారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ హర్ష పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఛైర్మన్ ఫ్లెక్సీ లను చింపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే బేబీనాయన

**బొబ్బిలి, సెప్టెంబర్ 06 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదిన సందర్భంగా వైసీపీ శ్రేణులు/ అభిమానులు బొబ్బిలి పట్టణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గత రాత్రి చింపివేయడం జరిగింది. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) వెంటనే పట్టణ సీఐ శ్రీ సతీష్ తో ఫోన్లో మాట్లాడి, బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బొబ్బిలి నియోజకవర్గంలో ఇటువంటి సంస్కృతిని ఎదగనివ్వరాదని, అది ఎవరు చేసినా కఠినంగా శిక్షించాలని అన్నారు.

# మీ సేవలు మండల విద్యాశాఖకు ఎంతో అవసరం

**– ఇద్దరు ఎంఈఓలను సన్మానించిన ఎమ్మెల్యే జగదీశ్వరి**




**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మండల విద్యా శాఖకు మీ సేవలు ఎంతో అవసరమని, భవిష్యత్తులో ఉపాధ్యాయులను తీర్చిదిద్దే బాధ్యత మీ ఇద్దరిపై ఉండాలని కోరుకుంటున్నానని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఇరువురు ఎంఈఓ లను ఘనంగా సన్మానించారు. గుమ్మలక్ష్మీపురం మండలం ఏజెన్సీ ప్రాంతమైన కారణంగా మండల విద్యాశాఖ అధికారులపై బాధ్యత ఎక్కువగా ఉంటుందని అన్నారు. మండల విద్యాశాఖ రథసారథులు బాధ్యతగా ఉన్న నాడే ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లో అంకితభావంతో విధులు నిర్వహిస్తారని ఆమె అన్నారు. ఇప్పటివరకు మండలాన్ని విద్యాపరంగా తీర్చిదిద్దిన మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, భీముడు లు ఇకపై కూడా బాధ్యతగా మండల విద్యాశాఖను రాష్ట్రంలోనే ఉన్నత మండలంగా తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలో సుమారు 40 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మేరకు ఘనంగా సన్మానించారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి






**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో బిఎస్ఆర్ కళ్యాణ మండపం వద్ద శనివారం సాయంత్రం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయని, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుమ్మలక్ష్మీపురం మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసి, పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులను మంచి మార్గంలో పెట్టి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, విద్యాబుద్ధులు నేర్పడంలో గురువును మించిన దైవం లేదని, అటువంటి గురువులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

ప్రతి ఒక్కరూ ఉత్తమ ఉపాధ్యాయులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి-2 భీముడు, ఎల్విన్ పేట సర్పంచ్ చైతన్య స్రవంతి, భద్రగిరి ఏపీఆర్ ప్రిన్సిపాల్ యుగంధర్, రిటైర్డ్ టీచర్స్ హరి ప్రసాద్, రథో మాస్టర్, బేత కృష్ణమూర్తి నాయుడు, గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టీ మెర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, గిరిజన కవి, రచయిత మల్లిపురం జగదీష్, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రంగరాయపురంలో భారీ అన్న సమారాధన

**– వినాయక నిమజ్జనం**






**లక్కవరపుకోట, సెప్టెంబర్6 (మేజర్ న్యూస్) :** మండలంలోని రంగారాయపురం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు అన్న సమారాధన కార్యక్రమములో గ్రామస్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు సాయంత్రం వినాయక నిమజ్జన ఊరేగింపు ను మేల తాళాలతో యువత నృత్యాల మధ్య ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు నవరాత్రి పూజలు అందుకుని భక్తులు నైవేద్యం గా భక్తి తో పెట్టిన ప్రసాదాలు పుష్టిగా అరగించిన బొజ్జ గణపయ్య అందరికి తన ఆశీర్వాదములను అందించి మళ్ళీ వస్తాను అంటూ నిమజ్జనం కి బయలు దేరడం తోఇన్నాళ్లు ఎంతో సందడిగా వున్నా వినాయక మండపాలు అన్ని బోసి పోయాయి సినీ గీతాలకు స్టెప్పుల వేసిన చిన్నారులు యువకుల మహిళల మొహం లో ఆనందం మాయం అయిన భావన కొట్టొచ్చినట్టు కనిపించింది అయితే మళ్ళీ గణపయ్య తప్పక వస్తాడు అనే గట్టి నమ్మకం వలన నిమజ్జన కార్యక్రమం లో అందరూ సంతోషం గా ఉత్సాహముగా పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగి జయలక్ష్మి బదిలీ చిరు సన్మానం



**తెర్లాం, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్) :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో ఎన్నికల విభాగంలో పనిచేసి బదిలీ పై రామభద్ర పురం వెళుతున్న కంప్యూటర్ ఆపరేటర్ ఎం.జయలక్ష్మి కి చిరు సత్కారం చేశారు. శనివారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ జి హేమంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె సేవలపై తహశీల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు గా నిర్విరామంగా సేవలు అందించి నందుకు ఆమె ను కొనియాడారు. అలాగే డిప్యూటీ తహశీల్దార్ గొంగాడ సత్య నారాయణ ఆర్. ఐ. ఎం. కృష్ణ మూర్తి నాయుడు పలువురు ఆమె సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది వీఆర్వోవీఆర్ఏ లు దుస్సాలువ కప్పి జ్ఞాపిక ను అందజేశారు. కార్య క్రమంలో వారితో పాటు మండల సర్వేయర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.